ప్రభాత
PRABHATA SURYA
సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 16 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్.. ఆయన తర్వాత సీఈవో ఎవరు..?

ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్‌ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




# ముందుగా 'పంచాయతే'!

- ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరపాలని సర్కార్ యోచన
- హైకోర్టులో గ్రామపంచాయతీ ఎన్నికలపై కేసు ఉండటంతో తొలుత వాటి నిర్వహణకు సానుకూలం
- జీపీ ఎన్నికలు జరగక కేంద్రం నుంచి నిలిచిపోయిన రూ.3 వేల కోట్ల నిధులు
- దీంతో ముందుగా ఈ నిధులు సాధించేలా, కోర్టు కేసు నుంచి ఉపశమనం పొందేలా కృషి




# ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లండి



- స్థానిక సంస్థల్లోనూ విజయబావుటా ఎగరేయండి
- జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికలపై శ్రద్ధ పెట్టండి
- జూబ్లీహిల్స్‌లో ఘన విజయంపై రేవంత్, మహేశ్,
- భట్టి, నవీన్‌లకు ఖర్గే, రాహుల్ అభినందనలు
- జూబ్లీహిల్స్ తీర్పు మా పాలనకు రెఫరెండం
- డిపాజిట్ రాని కిషన్‌రెడ్డి మాట్లాడ్డం హాస్యాస్పదం

హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం (17న) జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం కానుంది. ఈ భేటీలో చర్చించే ఎజెండాకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను సీఎస్ కె.రామకృష్ణారావు ఆదేశించారు. క్యాబినెట్‌లో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో నవంబరులో జరగాల్సిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలన్నదానిపై మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మంత్రుల అభిప్రాయాలు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని, స్థానికసంస్థల ఎన్నికలపై నిర్ణయం ప్రకటిస్తామని శుక్రవారం సీఎం రేవంత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే.. రిజర్వేషన్ల పెంపు జోలికి వెళ్లకుండా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కేటాయిస్తూ ముందుకెళ్లడమే ప్రస్తుతం పార్టీ - మిగతా2లో



# గిరిజన యోధులను విస్మరించారు

- కొన్ని కుటుంబాలకే ఘనత దక్కాలని ఆరాటపడ్డారు
- కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం
- తాము వచ్చాకే బిర్సా ముందాకు గౌరవం దక్కిందని వెల్లడి

5లో



## ఆసియా పసిఫిక్‌లో కీలకంగా భారత్


- విమానయాన వృద్ధిలో చైనాది కూడా ప్రధాన పాత్ర
- తొలి 9 నెలల్లో ప్రాంతీయంగా 10% పెరిగిన ఎయిర్ ట్రాఫిక్
- ఏపీటీఏ వెల్లడి




## ఆధార్ పౌరసత్వ రుజువు కాదు!

- ఫారం-6 వివాదంపై ఎన్నికల కమిషన్
- ఒకరికి ఒకే ఓటు.. చట్ట సవరణ ఉద్దేశమిదే
- సుప్రీంకోర్టుకు తెలిపిన ఈసీ

# 'ఫిరాయింపు'.. కొత్త మలుపు



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ విచారణ పూర్తి
- స్పీకర్ నోటీసులకు 8 మంది సమాధానం..
- స్పందించని దానం, కడియం... గడువులోగా స్పీకర్ విచారణ చేపట్టకపోవడంపై మళ్లీ సుప్రీంకు బీఆర్ఎస్
- రేపు జరగనున్న విచారణ.. దానం, కడియంపై వేటుపడితే మళ్లీ ఉప ఎన్నికలు

హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల వ్యవహారం కొత్త మలుపు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేయగా ఇద్దరు ఎమ్మెల్యేలు నేటికీ స్పందించలేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులకు స్పందించిన మిగతా 8 మంది ఎమ్మెల్యేలపై రెండు విడతల్లో సాగిన స్పీకర్ విచారణ శనివారం పూర్తయింది. దీంతో నోటీసులకు స్పందించని ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు పార్టీ ఫిరాయించిన - మిగతా2లో



# స్థానికంపై దృష్టిపెట్టండి

- అభ్యర్థుల ఎంపికలో పార్టీ విధేయత, సామాజిక సమీకరణాలు ప్రామాణికంగా తీసుకోండి
- ఎర్రవల్లి నివాసంలో కేటీఆర్, హరీశ్‌రావుతో భేటీలో కేసీఆర్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై చర్చ
- త్వరలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం

# పత్తి రైతు పరేషాన్ - నష్టాన్ని మిగిల్చిన తెల్లబంగారం

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15( ప్రభాత సూర్య):** రైతును ఆగం చేస్తున్న నిబంధనలు, ప్రభుత్వ విధానాలు దళారులకు మాత్రం లాభం చేకూరుస్తున్నాయి, దిద్దుబాటు చర్యలు తీసుకోక పోతే పత్తి రైతు భవిష్యత్తు అంధకారమే ..ప్రకృతి దెబ్బ, ప్రభుత్వ మొండి వైఖరి రైతుకు మిగిలింది గుండెకోతే ! ?భారతదేశానికి 'తెల్ల బంగారం'గా పేరుగాంచిన పత్తిని పండించే రైతు నేడు అంధకారంలో కూరుకుపోయాడు. అకాల వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే పంట నష్టంతో సతమతమవుతున్న రైతును.. ప్రభుత్వ నిబంధనలు, దళారీ వ్యవస్థ దోపిడీ మరింతగా కుంగదీస్తున్నాయి. ప్రభుత్వ విధానాలు రైతుకు కాకుండా దళారులకు అనుకూలంగా మారడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణం. ?భారీ నష్టంలో పత్తి రైతులు ?ఈ ఏడాది ప్రకృతి విలయం పత్తి రైతును కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, నాగర్‌కర్నూల్ వంటి ప్రధాన పత్తి జిల్లాల్లో అకాల వర్షాల వల్ల పంట తీవ్రంగా నాశనమైంది. ?అధికారిక లెక్కల ప్రకారం: రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.51 లక్షల ఎకరాల్లో పత్తి పంట పూర్తిగా ధ్వంసమైంది. ?ప్రధానంగా దెబ్బతిన్న ప్రాంతాలు: వరంగల్‌లో 55,000 ఎకరాలు, నల్లగొండలో 23,911 ఎకరాలు, ఖమ్మంలో 22,574 ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 18,647 ఎకరాల పంట నీటిపాలు కావడంతో వేలాది టన్నుల పత్తి నేలపాలైంది. ? ప్రభుత్వ వైఫల్యం: ఇంత పెద్ద నష్టం జరిగినా, రైతులకు తక్షణమే భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం, నష్టపరిహారం అందించడంలో నిర్లక్ష్యం వహించడం వ్యవస్థాగత వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ? మద్దతు ధర దూరం:తేమ పేరుతో దళారుల దోపిడీ ?ప్రస్తుతం పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు ?8,110. కానీ క్షేత్రస్థాయిలో రైతుకు దక్కుతున్న ధర మాత్రం కేవలం ?4,000 నుండి ?6,000 మాత్రమే! ఈ భారీ వ్యత్యాసానికి కారణం 'తేమ శాతం' నిబంధన. ?



నిబంధనల కొర్రీ : కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 12% కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయమని పట్టుబడుతోంది. ?సాధ్యాసాధ్యాలు: నిరంతరం కురుస్తున్న వర్షాల సమయంలో, కనీసం పందిరి సౌకర్యం కూడా లేని చిన్న రైతు తేమను తగ్గించడం అసాధ్యం.? దళారుల లాభం : ఇదే నిబంధనను ఆసరాగా చేసుకుని, జిన్నింగ్ మిల్లులు, దళారులు క్వింటాల్‌పై ఏకంగా ?2,000 నుంచి ?3,000 వరకు అడ్డగోలుగా కోతలు విధిస్తున్నారు. రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న విధంగా తేమ శాతాన్ని 20 వరకు ఎందుకు అమలు చేయలేకపోతున్నారో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి. ? కొనుగోలు వ్యవస్థలోని లోపాలు దళారుల దోపిడీకి దారి ?సీసీఐ కొనుగోళ్లు అక్టోబర్ 22న ?కేంద్రాల కొరత: రాష్ట్రంలోని 320 జిన్నింగ్ మిల్లుల్లో కేవలం 143 కేంద్రాల్లోనే కొనుగోళ్లు జరుగుతున్నాయి. కొనుగోళ్ల వేగం లేకపోవడం వల్ల, రైతు తన పత్తిని దళారుల గోదాములకు తరలించక తప్పడం లేదు. ?' కపాస్ కిసాన్' యాప్ గందరగోళం: స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేసిన 'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్మార్ట్‌ఫోన్ లేని రైతులకు స్లాట్ దొరకడం లేదు. సాంకేతిక లోపాల కారణంగా, పత్తి రైతు చేతిలో ఉన్నా, ప్రభుత్వ రికార్డుల్లో లేని విచిత్ర పరిస్థితి ఏర్పడింది. ? అంతర్జాతీయ ఒత్తిడి: దేశీయ రైతుకు ద్రోహం ?పత్తి ధరలు పడిపోవడానికి అంతర్జాతీయ ప్రభావం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమెరికా పత్తిపై ఉన్న 11



దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం దేశీయ రైతుకు చేసిన ద్రోహం. చవకైన విదేశీ పత్తిని దేశంలోకి అనుమతించడం వల్ల మన దేశీయ మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. ఇది మన రైతుకు కాకుండా, విదేశీ రైతుకు మద్దతు ఇవ్వడం ఎంతవరకు సమంజసం? తక్షణ చర్యలు అవసరం ?రైతు నిస్సహాయతను, మార్కెట్ అసమానతలను అంతం చేయాలంటే, ప్రభుత్వాలు తక్షణమే ?నష్టపరిహారం తక్షణ విడుదల: పంట నష్టపోయిన 1.51 లక్షల ఎకరాల రైతులకు బేషరతుగా ప్రత్యేక నష్టపరిహారం ప్రకటించి, వెంటనే అందించాలి. ? నిబంధనల సరళీకరణ: తేమ శాతం నిబంధనను తక్షణమే 20 వరకు పెంచాలి. కొనుగోలు కేంద్రాల వద్ద పత్తిని ఆరబెట్టడానికి ప్రభుత్వమే కనీస సదుపాయాలను కల్పించాలి.? కొనుగోళ్ల వేగవంతం: మిగిలిన జిన్నింగ్ మిల్లులకు వెంటనే అనుమతులు ఇచ్చి, కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలి. ?మద్దతు ధర రక్షణ : మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే దళారులు, వ్యాపారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని, రైతులకు భద్రత కల్పించాలి. ?రైతు అభివృద్దే దేశానివృద్ధి , రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుంది అలాంటి రైతు పట్ల నిర్లక్ష్య ధోరణి తగదు, తక్షణం ప్రభుత్వం పత్తిరైతుల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కల్పించడం ఎంతో అవసరం.. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

# పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే

**ప్రజల కష్టమంతా విద్య, వైద్యానికి సరిపోవడం లేదు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, నవంబర్ 15( ప్రభాత సూర్య):** దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా, పాలకులు మారిన ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో మార్పు మాత్రం రాలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. ప్రజలు ఆరు కాలం కష్టపడితే వచ్చిన డబ్బులు మొత్తము విద్యా, వైద్యానికి సరిపోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఒక్కరి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు అంటున్నారు తప్ప ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. అనాజిపురం గ్రామంలో చాలా వార్డులలో మురికి కాలువల సమస్య ప్రధానంగా ఉన్నదని వాటికి తక్షణం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని అన్నారు. ఇండ్లపై నుండి విద్యుత్తు లైన్లు పోవడం వల్ల ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని అన్ని వార్డులను సర్వే చేసి ఇండ్ల పైనుండి వెళ్లిన విద్యుత్తు లైన్లను తొలగించాలని అధికారులను కోరారు చేశారు. ప్రభుత్వము ప్రధానంగా ప్రజలకు అత్యంత కీలకంగా ఉపయోగపడేది విద్య, వైద్యమని చాలా మంది పేదలు తమ పిల్లలను ప్రైవేటు రంగంలో డబ్బులు పెట్టి చదివించలేక, ప్రైవేటు వైద్యము చేయించుకోలేక అప్పుల పాలవుతున్నారని చివరికి ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము విద్య, వైద్యము ప్రభుత్వ రంగంలో అందించాలని, ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులలో



మార్పు రావడానికి తగిన చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్ , మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్ , సభ్యులు బొల్లెపల్లి స్వామి , గంగాధరి రాజు , గంగాదారి భాను ప్రకాష్ , వెంకట్ స్వామి, మహేందర్, యండి అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

**విశాల భారతి హైస్కూల్లో విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన...**

**డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర**

**లీడ్ అకాడమిక్ అడ్వైజర్ ఆడెపు నిఖిల్**

**చౌటుప్పల్.నవంబర్ 15. ప్రభాత సూర్య :** విద్యార్థులు విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగం అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ పెంచుకొని కష్టపడి చదివి భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని డిఆర్డిఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాల భారతి హై స్కూల్ లో ఎడ్యూ ఎక్స్ పో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర, లీడ్ అకాడమిక్ అడ్వైజర్ ఆడెపు నిఖిల్ పాల్గొని విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన




శాస్త్ర పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర మాట్లాడుతూ... చంద్రయాన్ 3 ప్రయోగంలో తాను భాగస్వామిగా ఉన్నానని తెలుపుతూ రోవర్ ప్రజ్ఞాన్ పరికరం పని చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా కావడానికి



సలహాలను ఇచ్చి వారికి దిశాది నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సంగోజు లక్ష్మయ్య కుటుంబానికి అండగా జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల బారుగూడెం 18 వ వార్డు కి చెందిన సంగోజు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు.అట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తీసుకు రాగ వారు వారి స్వగృహనికి వెళ్లి వివరాలు తెలుసుకోగా ఆ కుటుంబం లో అందరిని కోల్పోయి మిగిలిన లక్ష్మయ్య కోడలు సంగోజు విజయా మాత్రమే ఇద్దరు పిల్లలు తో వుంది. అందరిని కోల్పోయిన మహిళకి తన కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తన వంతు సహాయంగా 5000/- రూపాయలు మరియు బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజి సర్పంచ్ పల్లెర్ల పాండు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎన్నబోయిన నాగరాజు లింగయ్య



శేష్ రెడ్డి సుంకర రమేష్ భద్ర చారి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న సుర్వి నరసింహ గౌడ్



**చౌటుప్పల్.నవంబర్ 15. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం తాళ్లసింగారం గ్రామంలో రెండవ వార్డులో ఇటీవల మరణించిన మట్టపల్లి యాదయ్య కుటుంబానికి తాళ్ల సింగారం మాజీ సర్పంచ్, చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ శనివారం మృతుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారికి 100 కేజీల బియ్యం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య, గ్రామ పెద్దలు దొనకొండ శీను, మట్టపల్లి యాదగిరి, నాగిళ్ల భూపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో.. 158వ వారం అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆద్వర్యంలో హుడాకాలనీలోని హెూప్పౌండేషన్ కార్యాలయం వద్ద ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 158 వారానికి చేరుకుంది. ఈ సంధర్భంగా సుమారు 3000 మంది పేదప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారు. ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునిండ భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు, కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ లో అన్న దాన కార్యక్రమం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు మియాపూర్ 108 డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యుడు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రాజేష్ ను కలిసి హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా పెదపూడి రాజేష్ మియాపూర్ బొల్లారం చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ప్రసాద్ టీం పాల్గొన్నారు.మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, పవన్, బాలు, అభిజిత్, రాము, లక్ష్మణ్, నరేష్ (నాని) లు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాతో పెదపూడి రాజేష్ ను సత్కరించడంజరిగింది.

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆర్థిక దోపిడిపై విచారణ జరిపించాలని వినతిపత్రం

**ఫీజుల ఆర్థిక దోపిడీపై విద్యార్థులకు అండగా ఉంటానని చమర్తి జగన్ మోహన్ రాజు భరోసా**



**రాజంపేట, నవంబర్ 15(ప్రభాత సూర్య):** ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధం లేకుండా విద్యార్థులంతా కళాశాల యాజమాన్యానికి ఫీజులు కట్టడమైనది.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఫీజు రియంబర్స్మెంట్ కళాశాల యాజమాన్యంకే చెల్లించడమైనదని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ – ఎస్ఎఫ్ఐ – పిడిఎస్యూ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఏఐటిఎస్ విద్యార్థులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి వినతిపత్రం అందజేశారు.అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల 2021-2025 బ్యాచ్ కు చెందిన క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి దగ్గర ? 15,000 లను కళాశాల యాజమాన్యం తీసుకున్నదని విద్యార్థులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని,మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.

# మా డబ్బు జమ అయ్యేవరకు పోరాడుతాం.

ఫీజు రియంబర్స్మెంట్లో కోత పెట్టిన
డబ్బులు వెంటనే జమ చేయాలి
అన్నమాచార్య కళాశాల గేట్ వద్ద
విద్యార్థుల ఆందోళన కార్యక్రమం
ప్లేస్మెంట్ పేరిట ఒక విద్యార్థి నుంచి
పదివేల రూపాయలు వసూలు చేసిన యజమాన్యం
డబ్బు జమ కాలేదని ఆ వ్యక్తి మా
ఉద్యోగి కాదని కాలేజ్ యజమాన్యం జవాబు
విద్యాశాఖ అధికారులు కాలేజీ పై
చర్యలు తీసుకోవాలి విద్యార్థుల డిమాండ్





**రాజంపేట, నవంబర్ 15( ప్రభాత సూర్య ):** బోయినపల్లి అన్నమాచార్య యూనివర్సిటీలో 2021-2025 సంవత్సరంకు చెందిన విద్యార్థుల దగ్గర నుంచి ప్లేస్మెంట్ ఇప్పిస్తామని 900 పైగా విద్యార్థిల దగ్గర నుంచి 15వేల రూపాయలను ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్కు జమ చేయడం జరిగింది. అయితే కళాశాల యాజమాన్యం అతని దగ్గర నుంచి రెండు సంవత్సరాలు కావస్తున్న డబ్బు అడగకపోవడంతో డబ్బు మొత్తాన్ని తీసుకొని పరారయ్యాడు. అయితే ప్రతి సెమిస్టర్కు ఫీజు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు ఫీజు కట్టి హాల్ టికెట్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మీద డబ్బులను టిడిపి ప్రభుత్వం గత నెల 29న కాలేజ్ అకౌంట్లోకి జమ చేసింది. శ్రీనివాసరావు ప్రతి విద్యార్థి దగ్గర 15000 తీసుకొని పరారవడంతో అతను ఏం చేయలేక ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు రింబర్స్మెంట్ డబ్బు 34350 రూపాయలలో 15000 రూపాయలు కోత పెట్టి విద్యార్థుల ఖాతాల్లో జమ చేసింది. ఇది గమనించిన విద్యార్థులు శనివారం కళాశాల గేటు వద్ద భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. యజమాన్యాన్ని మాకు తెలియకుండా కోత పెట్టారని ప్రశ్నించగా మీరు శ్రీనివాసరావుకు ప్లేసెమెంట్ ట్రైనింగ్ కు జమ చేశారు ఆయన మా ఉద్యోగి కాదు అంటూ యాజమాన్యం బకాయించినట్లు విద్యార్థులు తెలిపారు. నోట్ ద్యూ పత్రంలో అన్ని సంతకాలు చేశారు కానీ ఎందుకు ఈ నాటకం అని ప్రశ్నించారు. విద్యార్థి డబ్బులు పూర్తిగా తిరిగి వచ్చేవరకు పోరాడుతామని అన్నారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి తమకు రావలసిన డబ్బును వచ్చేలా చూడాలని విద్యార్థుల కోరారు.

## శ్రీశ్రీశ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో

శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుడి గుట్ట శిరిడి సాయిబాబా దేవాలయంలో శ్రీశ్రీశ్రీ శంఖారానంద స్వామీజీ ఆధ్వర్యంలో భాగ్యం జంగయ్య రమాదేవి పుణ్య దంపతులచే శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించడం జరిగింది. సంధ్యా కాలము లోదీపార్చన జరిగినది .శ్రీశ్రీశ్రీ దయానంద స్వామి షాద్నగర్ రామకోటి మలయాళ ఆశ్రమ పీఠాధిపతులు, శ్రీశ్రీశ్రీ జయదేవనంద స్వామి తాడిపత్రి ఆశ్రమం, సోలాపూర్ గాజుల శ్రీనివాసులు పద్మ బ్రాహ్మణ పంతులు,ఏలే వాసుదేవ్ పంతులచే శివపంచాయతన విగ్ర ప్రతిష్టాపన జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామ భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ విజయంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయాన్ని సాధించిన నవీన్ యాదవ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ చారిత్రాత్మక విజయం తెలంగాణ రాష్ట్ర మాన్యమయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వానికి, ప్రజల అచంచల విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని, మియాపూర్ ఆర్బీఆర్ ప్రాంగణంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్ ,పెద్దలు,స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు, ప్రజలు విస్తృతంగా పాల్గొని సంబరాలను సందడిగా జరిపారు. ఈ సందర్భంగా మిఠాయిల పంపిణీ కూడా జరిగింది. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ విజయం ప్రజల తీర్పు, ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ విజయం యువ నాయకత్వం, ప్రజాసేవ పట్ల అంకితభావం గెలిచిందని అభినందించారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన దిశగా రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజలకు ఆశాజ్యోతి కల్పిస్తుందని అన్నారు. మియాపూర్ ప్రజలతో కలిసి పనిచేసి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల భాస్కర్ గౌడ్ , సుబ్బారావు, చక్రపాణి, మధు, వెంకటేశ్వరరావు, రమేష్, రాజేష్, కామినేని వాసు ,సుబ్బరాయుడు, నరసింహ, రమేష్, వంశీ, వినోద్, ప్రవీణ్, సతీష్, సాయి నిఖిల్, రత్నచారి, సుబ్బ నాయుడు, బాలకృష్ణ, కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు

## నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి





ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్,నవంబర్ 15,ప్రభాత సూర్య:** నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడలో నూతనంగా ఎవిఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పట్నం ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,కోషిక ఐలయ్య,కుంట గోపాల్ రెడ్డి,మర్రి మహేందర్ రెడ్డి, కాకుమాను సునీల్, మెత్తరి దర్శన్, పుల్లగురం విజయానంద్ రెడ్డి, గుండ ధనరాజ్, హాస్పటల్ నిర్వాహకులు, డాక్టర్లు అభిలాష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సన్మానించిన

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు
జక్కల ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15 ( ప్రభాత సూర్య):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సన్మానించారు. పూలమాల శాలువాలతోసత్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు జూబ్లీహిల్స్ గెలుపు నిదర్శనం అన్నారు. ఈ గెలుపుతో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యమని ఆయన వివరించారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్న తపనతో అందరికీ మంచి చేస్తూ ఓ మహా యజ్ఞాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నా



**కరీంనగర్, నవంబర్ 15(ప్రభాత సూర్య):** తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేస్తూ సొంత లాభం కొంతమనుకొని కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరి సహాయం అందించి దేవుడిగా మారుతున్నాడు...ఆపద సమయంలో రక్తం అవసరం ఉంది అని ఫోన్ చేస్తే చాలు ఎక్కడున్నా వచ్చేస్తాడు,బోలతనం నిండిన మనసుతో.. ఇతరులు కష్టాల్లో వున్నప్పుడు ... ఆపదలో పడినప్పుడు చూసి తట్టుకోలేక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికి వెళ్ళి చేతనైన సాయం చేసే గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి... ఇలా ఇటు మానవత్వాన్నీ ... అటు భక్తితత్వాన్ని ఆవిష్కరిస్తూ తమ జీవితాన్ని సేవ మార్గంలో కొనసాగిస్తూ మానవ జన్మకు అర్థం.. పరమార్థం తెలుసుకుంటున్నాడు, సమాజానికి తెలియజేస్తున్నాడు,గతంలో ఎందరో చక్రవర్తులు ఈ భూమిని పాలించారు..ఎన్నో విజయాలు సాధించారు.కానీ ఏ ఒక్క మహారాజూ పొందవలసినది పొందాను,అంతా అనుభవించాను అనే తృప్తితో గతించలేదు. ఎందుకంటే ఏదీ ఆశించకుండా దానం వారు చేయలేదు, కాబట్టి మనం ఉన్నదాంట్లో. తోచినంత రక్తదానం చేసి.. మానసికంగా రాజయోగం అనుభవిస్తున్నాం అంటూ రక్తహీనతతో బాధ పడుతున్న వారికి తన వంతు తన శరీరంలోనీ రక్తాన్ని అందిస్తూ ప్రాణం పోస్తున్నాడు. కరీంనగర్ జిల్లా బొమ్మకల్ డివిజన్ వాసి గాలిపెల్లి కుమార్, 54 సార్లు రక్తదానం చేసిన మహనీయుడు)

## పుస్తక పఠనం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్

జిల్లా గ్రంథాలయ చైర్మన్



**నలగొండ నవంబర్ 15 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తకాలు చదవడం ద్వారా కలిగే ప్రత్యక్ష అనుభవం ఎంతో అనుభూతిని ఇస్తుందని శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం ఏ హఫీజ్ ఖాన్ అన్నారు. పుస్తకాలు గత చరిత్రను జ్ఞానాన్ని, భావాన్ని అందజేస్తాయి పుస్తకం లేనిదే ప్రపంచం లేదు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన

జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ
మెంబర్ - పానుగోతు బాలు నాయక్




**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 15(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వెంకంబావి తండా గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పానుగోతు వసంత 60000 , కొర్ర సంతోష్ 38000, కొర్ర సునీత 41500, జరుప్ల జలంధర్ 19000 చెక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో కరంటోత్ రమేష్ నాయక్, పానుగోతు కృష్ణ, రమావత్ లాల్సింగ్, వడ్త్య శంకర్,రమవత్ రాజు, కొర్ర ఘంశ, కె.దేవుజ,కె.భోజ్యు, పి.కిషన్.కె.రాజు, ఆర్.రమేష్ , ఆర్.లాలు, కె.శంకర్, కె. భాస్కర్, కొర్ర సురేందర్,పి. గోపాల్ ,ఆర్. లచ్చు, కె.చించు, ఆర్. వెంకటేష్, కొర్ర సాయి కుమార్, కొర్ర మహేందర్ గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన తోటి మిత్రులు




**పెబ్బేరు నవంబర్15 ప్రభాత సూర్య** పెబ్బేరు పట్టణానికి చెందిన సాయికుమార్ భార్య సుమలత గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం సాయికుమార్ మిత్రులు అతనికి ఆర్థిక సహాయం అందించారు. అతని పదో తరగతి పాఠశాల మిత్రులు పరామర్శించి మిత్రుడు సాయికుమార్ ఇంటికి వెళ్లి తమ వంతు సహాయంగా రూపాయలు 20వేల500 ఆర్థిక సాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సహదేవ్, గిరిబాబు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మునుగోడువ్యవసాయ సంచాలకులు బి వేణుగోపాల్ ఆధ్వర్యంలో కప్పాస్ యాప్ పై అవగాహన



**మర్రిగూడ నవంబర్ 15 ప్రభాత సూర్య** మండలంలో మర్రిగూడ ,ఎర్రగాండ్లపల్లి గ్రామాలలో కాటన్ కప్పాస్ యాప్ లో స్లాట్ బుకింగ్ పైన రై వల్లతులకు అవగాహన కల్పించడం జరిగింది. 17 వ తారీకు నుండి రైతులు స్లాట్ బుక్ చేసుకొని పత్తి అమ్మకాలు చేసుకోవచ్చని తక్కువ ధరకు అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని మరియు రైతులు పత్తి 8 నుండి 12% తేమ ఉండేటట్టు చూసుకోవాలని సూచించారు ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నచో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాహస ఏఈఓలు విజయ్, నాగ స్వాతి, రాధిక, శ్రీలత, సుజాత మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## టిఆర్ఎస్ (డి) పార్టీ కి తెలంగాణ ఉద్యమకారుల కు మద్దతు





**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** టిఆర్ఎస్ (డి) పార్టీ తెలంగాణ ఉద్యమకారుల కోసం పోరాటం చేస్తుంది. తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను విడిచిపెట్టి జైలు పాలై ఎన్నో కేసులు బనాయించుకొని ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యను పట్టించుకున్న నాధుడే లేడు. అందుకే తెలంగాణ ఉద్యమకారుల కోసం టిఆర్ఎస్ ( డి) పార్టీ ఉద్యమం చేయాలని నిర్ణయించుకున్నది. తెలంగాణ ఉద్యమ కారులకు ఇండ్ల స్థలం కేటాయించడంతో పాటు ఇండ్లు నిర్మించాలని వారికి నెలకు 25 వేల రూపాయలు జీతముగా చెల్లించాలని వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని వారికి ఉచిత వైద్యం అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఉచిత విద్య కల్పించాలని టిఆర్ఎస్ ( డి) డిమాండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు

# మీడియా స్వేచ్ఛ ఎండమావేనా!




ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్ట కాలంలో ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. భారత దేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికలు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పురాకపోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే, కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా. పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నించడం కొనసాగు తున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజ నాల ను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకు న్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డు పెట్టుకొని లాభాలు సంపాదిం చటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించ టంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్ను అమలు జరుపుతున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాకపోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపివేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్సు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయు తమైన, జవాబుదారీ తనంతో కూడిన దిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.

# శ్రీబాగ్ ఒడంబడిక నేపథ్యం



రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణకు 1937 నవంబర్ 16 వతేదీ జరిగిన శ్రీబాగ్ ఒడంబడిక నివురు గప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది. ఎనిమిది దశాబ్దాలు దాటినా, మానని గాయంలాగా ఇప్పటికీ కెలుకుతోంది. గత కొన్ని ఏళ్లుగా నవంబర్ మాసం వస్తే రాయలసీమలో అలజడి రేగుతోంది. ఈ ఏడు సైతం సీమలో ఎవరికి వారు పలు ప్రజా సంఘాలు నవంబర్ 16 వతేదీ శ్రీబాగ్ ఒడంబడిక అమలు చేయాలని డిమాండ్ చేసేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులు యువత పలు పట్టణాల్లో ప్రచారంలో భాగంగా పోస్టర్లు కర పత్రాలు ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై కోస్తా ఆంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య ఏర్పడిన అపోహలను, విభేదాలను తొలగించే ఉద్దేశంతోఉమ్మడి మద్రాసులో 1937లో నవంబరు 16న ఎనిమిది మంది సభ్యుల సమక్షంలో జరిగిన ఒప్పందమే శ్రీబాగ్ ఒడంబడిక. దీనినే పెద్ద మనుషుల ఒప్పందం అని కూడా అంటారు. దీని ముఖ్య ఉద్దేశం రాయలసీమ అభివృద్ధి, ప్రయోజనాలు. మద్రాసులో కాశీనాథుని నాగేశ్వరరావుగారి శ్రీబాగ్ మహలు లో 1937 నవంబరు 19న సమావేశమై (సర్కారాంధ్ర, రాయలసీమ) సామరస్య సాధనగా పెద్ద మనుషుల ఒప్పందం ( శ్రీబాగ్ ఒడంబడిక ) సాధించారు. ఆస్థల గౌరవార్థం ఆ ఒడంబడికను శ్రీబాగ్ ఒడంబడికగా పిలవడం జరిగింది. ఈ ఒప్పందం వీరిమధ్య సదవగాహనను పెంపొందించి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో కోస్తా, రాయలసీమ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. 1926లో ఏర్పాటైన ఆంధ్ర విశ్వవిద్యాలయమును ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే విషయంతో ఈ విభేదాలు మొదలయ్యాయి. అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి డా. సుబ్బారాయన్ తీసుకున్న నిర్ణయాలు ఇందుకు ఇతోధికంగా తోడ్పడ్డాయి. ఆ తరువాత, 1913నుండి, 1935 వరకు జరుగుతూ వచ్చిన ఆంధ్ర మహా సభ సమావేశాలలో, ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలోను ఇవి బయటపడుతూ ఉండేవి. 1917లో నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో ప్రత్యేకాంధ్ర తీర్మానాన్ని ఓడించ డానికి రాయలసీమ, నెల్లూరు ప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నించారు. 1924లో విజయవాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీచేసిన రాయలసీమకు చెందిన నాయకుడు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావును ఆంధ్ర నాయకులు ఓడించారు. ఆనాటి రాయలసీమ రాజకీయ నాయకత్వంలో తమిళుల ప్రాబల్యం అధికంగా ఉండటం, వారు సహజంగానే ప్రత్యేకాంధ్రకు వ్యతిరేకంగా ఉండటం ఈ విభేదాలకు ఒక ప్రధాన కారణం. కేశవ పిళ్ళై, ఏకాంబర అయ్యర్ వీరిలో ప్రముఖులు. 1934 లో రాయలసీమ పరిరక్షణ పేరుతో జస్టిస్ సి. యల్. నరసింహా రెడ్డి కె. సుబ్రహ్మణ్యం చొరవతో రాయలసీమ మహాసభ ఏర్పాటు చేశారు. 1934 జనవరిలో మద్రాసులో తొలి సభ జరిగింది. కడపకు చెందిన నెమలి పట్టాభిరామా రావు సభకు అధ్యక్షత వహించగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సెంట్ మెంట్ ను వ్యతిరేకించే తమిళ కాంగ్రెస్ నేత యస్. సత్య మూర్తి సభను ప్రారంభించారు. తిరిగి 1935 సెప్టెంబర్ లో రెండవ సభ కడపలో జరిగింది. 1937 లో జరిగిన ఎన్నికల్లో జస్టిస్ నరసింహా రెడ్డి సుబ్రహ్మణ్యం ఓడి పోయారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినది. 1937 ఎన్నికల తర్వాత ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్షులుగా భోగ రాజు పట్టాభి సీతారామయ్య ఎన్నికైనారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రతరం చేశారు.అయితే రాయలసీమ ప్రాంత నేతల సహకారం లేనిదే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించడం సాధ్యం కాదని కోస్తా కాంగ్రెస్ నేతలు గుర్తించారు. 1937 అక్టోబర్ లో విజయవాడలో ఆంధ్ర మహాసభ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రాయలసీమకు చెందిన కడప కోటి రెడ్డి అధ్యక్షత వహించగా హలా హర్వి సీతారామ రెడ్డి ప్రారంభించారు. ఇరువురు కూడా రాయల సీమ నుండి శాసనసభ్యులుగా వున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సహకరించాలంటే రాయలసీమ ప్రయోజనాలకు రక్షణ ఇవ్వ వలసినదిగా ఇద్దరూ కోరారు. ఈ మహాసభలో జరిగిన చర్చలు పరస్పరం భావాలు ఇచ్చి పుచ్చుకున్నందున శ్రీబాగ్ ఒడంబడిక కుదరడానికి పునాది రాయి పడింది. నాయకులు విభేదాలను తొలగించుకోవాలన్న నిశ్చయానికి వచ్చారు. మంత్రివర్గం ఏర్పాటు, నీటిపారుదల, రాజధాని మొదలైన విషయాలలో రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయల సీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకట ప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపాండ్య సుబ్బారావు, వరదాచారి, పప్పూరి రామాచారి, సుబ్బరామి రెడ్డి, ముళ్ళపూడి పల్లంరాజు తదితర సంఘ సభ్యులంతా 1937 నవంబర్ 16న మద్రాసులో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్‌లో సమావేశమై, ఒక ఒప్పందానికి వచ్చారు. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆ ఇంటి పేరుమీదనే ఈ చారిత్రాత్మక ఒప్పందానికి శ్రీబాగ్ ఒడంబడిక అని పేరు వచ్చింది. రాష్ట్ర రాజధాని మద్రాసుగానీ, రాయలసీమలో ఏదో ఒక పట్టణం అయివుండాలి. శాసనసభలో రాయల సీమకు సరియైన ప్రాతినిధ్యము ఉండాలి. సరి సమాన సంఖ్యలో మంత్రు లుండాలి. ఆర్థిక వెనుక బాటు తనం మూలాన వెంటనే తుంగభద్ర, హగరి ప్రాజక్టులు చేపట్టాలి. రాష్ట్ర ఆదాయాన్ని సమానంగా పంచాలి. ఆంధ్ర యూనివర్సిటీ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం. ఒకటి - వైజాగ్‌లో రెండవది అనంతపురంలో నెలకొల్పడం. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆర్థికాభివృద్ధి కోస్తా ప్రాంతంతో సమానంగా సాధించేందుకు తుంగభద్ర కృష్ణ, పెన్నా నదులపై నిర్మించే పెద్ద ప్రాజెక్టుల ప్రయోజ నాలు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. చట్ట సభల్లో రిజర్వేషన్ స్థానాలు మినహా జనరల్ స్థానాలు జిల్లా స్థాయిలో సమానంగా వుండాలి. రాజధాని హైకోర్టు వేర్వేరు ప్రాంతాల్లో వుండాలి. ముందు ఛాయిస్ రాయలసీమకు ఇవ్వాలి. సదరు తీర్మానాలు సభలో ప్రవేశ పెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదంపొందడం జరిగింది.

## కార్పొరేటర్ చామకూరి ఆధ్వర్యం లో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లో నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. స్వీట్స్ పంపిణీ చేశారు.ఆ భగవంతుని ఆశీర్వాదాల తో తుమ్మల నాగేశ్వరరావు ఎల్లవేళలా చల్లగా ఉండాలని డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది పార్టీ కార్యకర్తలు జవాన్ నాగరాజు పాషా నాగ దుర్గ గోపాల్ గణేష్ శ్యామ్ లక్కీ సాయి రాధా క్రిష్ణ రామ చారి నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిహార్ ఫలితాలు దేశ రాజకీయాలపై ప్రభావం

బిహార్ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలపై ముఖ్య ప్రభావం చూపనున్నాయి. ఎన్డీయే స్పష్టమైన విజయంతో కూటమికి మరింత బలం చేకూరింది. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే సుదీర్ఘ రాజకీయ వారసత్వం గల ఈ రాష్ట్రంలో, 243 స్థానాల కోసం ఎన్నికలు జరిగాయి. నితీశ్ కుమార్ నాయకత్వంలో అభివృద్ధి, యువత, మహిళల ఓటర్ల మద్దతుతో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే కూటమి డబుల్ సెంచరీ సాధించడం అద్భుతమైన విషయం. బిహార్ ఎన్నికల్లో ఇంతటి విజయం సర్వేలతో సహా ఎవరూ ఊహించలేదు. ఎన్ని ఆరోపణలు వెల్లువెత్తినా ఓటర్లు అత్యధికంగా ఎన్డీయే వైపు మొగ్గు చూపడం విశేషం. భారతదేశంలోని అత్యంత రాజకీయ ప్రాధాన్యత కలిగిన రాష్ట్రాల్లో బిహార్ మీద అందరి దృష్టి నిలిచింది. జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే సుదీర్ఘ రాజకీయ వారసత్వం గల ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. సుమారు 69 పార్టీలు పోటీచేసిన ఈ ఎన్నిక, దేశంలో అత్యంత పోటీతత్వంతో కూడినట్లుగా నిలిచింది. మహాగఠ్‌బంధన్ ప్రజా సంక్షేమాన్ని తన ఎజెండాలో ప్రధానంగా ఉంచినప్పటికీ, ఓటర్లకు అభివృద్ధి - ఆధారిత విధానం ఎక్కువ ఆకర్ష ణీయంగా ఉండిందని. ఫలితాలు సూచిస్తున్నాయి, భవి ష్యత్తులో బిహార్ 'అభివృద్ధి-కేంద్రీకృత' పాలన వైపుగా కొనసాగుతుంది. పైగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అభివృద్ధి కేంద్రిక వ్యూహాలు మరింత ప్రాధాన్యం పొందవచ్చు. ఏ రకంగా చూసినా ఇది ఎన్డీయే కూటమికి అపూర్వ విజయం అనే చెప్పాలి. ప్రశాంత్ కిశోర్ ప్రారంభించిన జన సురాజ్ ఉద్యమం కొత్త రాజకీయ వేదికగా నిలిచింది. అభివృద్ధి ఆధారిత ప్రజాధారిత పాలనకు ప్రతిపాదించిన ప్రయత్నాలు, ఎక్కువ సీట్లు దక్కకపోయినా ఓట్లను చీల్చడంలో ప్రభావం చూపాయి. ఇక అలాగే ఓటర్ జాబితా సవరించిన తర్వాత కొత్త ఓటర్లు, యువ ఓటర్లు, వలస తిరిగి వచ్చిన ఓటర్లు ఎక్కువగా పాల్గొన్నారు. ఈ కారణంగా 64.66% పోలింగ్ నమోదైంది. ఇది రాష్ట్రంలో అత్యధికం. ఎన్డీయే మేనిఫెస్టో ప్రధాన దృష్టి అభివృద్ధి, పరిశ్రమలు, టెక్నాలజీ ఆధారిత పాలన, ఉద్యోగాలు 1 కోటి ప్రభుత్వ ఉద్యోగాల హామీస్కిల్ డెవలప్‌మెంట్, మెగా స్కిల్ సెంటర్లు, యువతను నైపుణ్యవంతులుగా తయారు చేయడం మహిళా సాధికారత, లఖ్‌పతి దీదీలు, మిషన్ క్రోర్‌పతి పథకాలు, రైతులు, వ్యవసాయ ఎగుమతుల పెంపు, పెట్టు బడుల ద్వారా మద్దతు ఆరోగ్యం, హాస్పిటల్స్, మౌలిక సదుపాయాలు, అవినీతి వ్యతిరేక విధానం, అభివృద్ధి ఆధారిత పారదర్శక పాలన పెట్టుబడులు, టెక్నాలజీ, ?50 లక్షల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నారు. మహాగఠ్‌బంధన్ మేనిఫెస్టో ప్రధానంగా ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ఉద్యోగాలపైనే ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం హామీ స్కిల్ డెవలప్‌మెంట్ విద్యా ర్థులకు ఉచిత సేవలు, కళాశాలలు మహిళా సాధికారత, మై-బెహిన్ యోజన, పీూ×-దీజు× పథకాలు రైతుల కోసం పంట మద్ధతు ధర హామీ, అన్ని పంటలకు?25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా, ఓపీఎస్ పునరుద్ధరణ, ఉచిత విద్యుత్, పెన్షన్లు అవినీతి వ్యతిరేక విధానం జీరో టాలరెన్స్ పెట్టుబడులు అండ్ టెక్నాలజీ, ప్రభుత్వ వ్యయ ఆధారిత సంక్షేమం, హౌసింగ్, రోడ్లు, సామాజిక సేవలు రెండు మేనిఫెస్టోలు ఉద్యోగాలు మహిళా సాధికారతపై దృష్టి పెట్టినా, ఆ రాష్ట్ర ఓటర్లు ఈ సారి అభివృద్ధి ఆధారిత విధానానికి ప్రాధాన్యం ఇచ్చారు. మహాగఠ్‌బంధన్‌లో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు పొందడం వల్ల, ఫలితంగా వీ+దీ మొత్తం గెలుపు సాధించలేకపోయింది. కాంగ్రెస్ ఎక్కువ సీట్లు తీసుకోవడం వల్ల ఇతర కూటమి పార్టీల ప్రధానంగా ఆర్జేడీ కోసం సీట్లు తగ్గిపోయాయి. ఈ అసమతుల్యత కారణంగా, వీ+దీ ను విజయవంతం చేయడానికి అవసరమైన నెంబర్ చేరలేక, కూటమి పరాజయం ఎదుర్కొంది. నితీశ్ కుమార్ పాత్ర బిహార్ రాజకీయాల్లో కేవలం కుటుంబం- కుల ఆధారిత నాయకత్వంగా కాకుండా, సమగ్ర సామాజిక రాజకీయాలను ప్రతిబింబిస్తుంది. కులాన్ని ప్రధాన అంశంగా కాకుండా, మహిళల, యువత ఓట్లు ఆకర్షించారు.

# ముందుగా 'పంచాయతే'..!

హైదరాబాద్

రాష్ట్రంలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల 17న జరగనున్న మంత్రిమండలి సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై తదుపరి విచారణ జరిగే ఈ నెల 24లోగా సమాచారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం అనివార్యంగా నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. 17న జరిగే కేబినెట్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకున్న వెంటనే.. ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉన్నట్టు 18న కోర్టుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సర్కారు తెలియజేయనున్నట్టు సమాచారం.
అదీగాకుండా హైకోర్టులో కేసు కూడా గ్రామపంచాయతీ ఎన్నికలపైనే ఉండటంతో, తొలుత ఆ ఎన్నికలు నిర్వహించా లని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఎన్ని కల నిర్వహణకు సంబంధించి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కూడా సంకేతాలిచ్చారు. కేబినెట్ భేటీలో పంచాయతీ ఎన్నికలపై సహచర మంత్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని, కోర్టులో ఉన్న కేసు పరిస్థితి, ప్రస్తుత పరిణామాలపై బేరీజు వేశాక నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పారు.

**పథకాలకు ప్రజల మద్దతు**

తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ భారీ మెజారిటీతో గెలవడంతో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు ప్రజలు మద్దతు తెలిపారని ప్రభుత్వపెద్దలు భావిస్తున్నారు. అందువల్ల ఈ ఊపులోనే రాష్ట్రవ్యాప్తంగా జరిగే పంచాయతీ ఎన్నికలకు కూడా వెళితే సానుకూల ఫలితాలు సాధించవచ్చుననే భావన వ్యక్తమవుతోంది. అంతేకాకుండా స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మటుకు నిధులు, అభివృద్ధి పనులు, ఇతర అవసరాల కోసం అధికారంలో ఉన్న పార్టీకేప్రజలు మద్దతు తెలిపే




అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.
గ్రామపంచాయతీ పాలక మండళ్ల కాలపరిమితి ముగిసి 21 నెలలు కావొస్తున్నా సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన రూ.3 వేల కోట్ల నిధులు నిలిచిపోయాయి. అందువల్ల ఆ నిధుల కోసమైనా వెంటనే ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు 21 నెలలుగా కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నిధులు విడుదలకాక పల్లెల్లో పాలన చేజారుతుండటంతో దానిని వెంటనే చక్కదిద్దాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

**ఎస్ఈసీ సిద్ధం**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన వంటి రాజకీయ పరమైన నిర్ణయాలపై స్పష్టత వచ్చాక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు వెళితే బావుంటుందనే అభిప్రాయంతో సర్కార్ ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) కూడా ఎన్నికలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు హైకోర్టుకు తెలియజేసింది. స్థానిక సంస్థల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీల రిజర్వేషన్ల శాతం, ఎన్నికల తేదీలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందిన వెంటనే నిర్వహణ ఏర్పాట్లు చేసుకుంటామని చెప్పింది.

# స్థానికంపై దృష్టిపెట్టండి

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు శనివారం ఎర్రవల్లి నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఇటీవల తన సోదరి భర్త, హరీశ్‌రావు తండ్రి మరణం నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని కేసీఆర్ ఎర్రవల్లికి ఆహ్వానించినట్లు తెలిసింది. కేటీఆర్ కూడా ఎర్రవల్లికి వెళ్లడంతో ఈ కీలక భేటీ జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ భేటీలో జూబ్లీహిల్స్ ఫలితంపై వివిధ కోణాల్లో చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల అంశం ప్రస్తావనకు వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతను కూడా ఇప్పటి నుంచే ప్రారంభించాలని కేసీఆర్ వారిని ఆదేశించారు.
రిజర్వేషన్లకు అనుగుణంగా పార్టీ విధేయత, సామాజికవర్గ సమీకరణాలు, కొత్త తరాన్ని ప్రోత్సహించడం తదితరాలను అభ్యర్థుల ఎంపికలో ప్రామాణికంగా తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. పార్టీకి దూరమైన వర్గాలను గుర్తించి రాబోయే రోజుల్లో ఆయా వర్గాలకు చేరువయ్యేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, కేడర్‌కు శిక్షణ కార్యక్రమాలు తదితరాలు స్థానిక ఎన్నికల షెడ్యూలును దృష్టిలో పెట్టుకుని ఖరారు చేయాలని ఆదేశించారు.

**మరింత లోతుగా అధ్యయనం**

జూబ్లీహిల్స్ ఫలితాలను బూత్‌ల వారీగా మరింత లోతుగా అధ్యయనం చేయాలని కేసీఆర్ ఆదేశించారు.



ఉప ఎన్నికకు బీఆర్ఎస్ సన్నద్ధత, పార్టీ అభ్యర్థి ఎంపిక, ప్రచారంలో నేతల మోహరింపు, ప్రచారం తీరుతెన్నులు తదితరాలపై సమీక్షించారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అనుసరించిన ఎత్తుగడలు, పోలింగ్ వ్యూహం తదితరాలను కేసీఆర్ విశ్లేంచారు.

**ఉమెన్ పవర్ ఉత్పత్తులు**

కాంగ్రెస్ అనుసరించిన ప్రలోభాలు, బెదిరింపుల పర్వంతోపాటు అధికార దుర్వినియోగం మూలంగా ఫలితం ఆశించిన రీతిలో రాలేదనే అభిప్రాయం ఈ భేటీలో వ్యక్తమైనట్లు తెలిసింది. అయితే బీఆర్ఎస్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో సర్వశక్తులూ కేంద్రీకరించడం వల్లే పార్టీ అభ్యర్థికి గణనీయమైన ఓట్లు వచ్చినట్లు కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న నేతలను కేసీఆర్ అభినందించారు. త్వరలో తెలంగాణ భవన్ లేదా ఎర్రవల్లిలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

# మితంగా తీసుకున్నా ముప్పే

భోజనం, స్నాక్స్ సమయంలో సోడా ఒక ప్రధాన ఆహారంగా మారింది. మితంగా సోడా తీసుకోవడం కూడా కాలేయ ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలను కలిగిస్తుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. రోజూ డైట్ సోడా లేదా చక్కెరతో తయారైన పానీయాలు తాగడం వల్ల నాన్%-%ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ) ప్రమాదం పొంచి ఉందని తేలింది. చక్కెరతో తయారైన తీపి పానీయాలు (ఎస్ఎస్‌బీలు), తక్కువ చక్కెర లేదా చక్కెరరహిత తీపి పానీయాలు (ఎల్ఎన్ఎస్ఎస్‌బీ) రెండూ కూడా జీవక్రియను దెబ్బతీస్తాయి.
తద్వారా మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ స్టిటోటిక్ లివర్ డిసీజ్ (ఎంఏఎస్ఎల్‌డీ) అభివృద్ధి చెందే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనంలో వెల్లడైంది. ఎంఏఎస్ఎల్‌డీని గతంలో వైద్యులు ఎన్ఏఎఫ్ఎల్‌డీ అని పిలిచేవారు. రోజూ ఒక బాటిల్ డైట్ సోడా/కృత్రిమ చక్కెరతో తయారైన పానీయాలు తాగడం వల్ల ఎంఏఎస్ఎల్‌డీ ప్రమాదం 60% పెరుగుతుంది. అలాగే చక్కెర పానీయాల విషయంలో ఈ వ్యాధి ముప్పు 50% అధికం అవుతుందని అధ్యయనంలో తేలింది.

**లక్ష మందికిపైగా..**

జీవ సంబంధమైన, ఆరోగ్యం, జీవనశైలి సమాచారాన్ని సేకరిస్తున్న యూకే బయోబ్యాంక్ డేటా ఆధారంగా... దశాబ్ద కాలంలో 1,23,788 మందిపై ఈ పరిశోధన సాగించారు. పరిశోధన ప్రారంభంలో ఎవరికీ కాలేయ వ్యాధి లేదు. సమగ్ర ఆహార సంబంధ ప్రశ్నావళి ఉపయోగించి పరిశోధకులు పానీయాల వినియోగంతో మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ స్టిటోటిక్ లివర్ డిసీజ్‌కు ఉన్న సంబంధాన్ని పరిశీలించారు.
నాన్%-%ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌ను మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ స్టిటోటిక్ లివర్ డిసీజ్ అని కూడా పిలుస్తారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయినప్పుడు ఇది సంభవిస్తుంది. సిర్రోసిస్ లేదా కాలేయ కేన్సర్‌కు కూడా కారణమవుతుంది. అధికంగా ఆల్కహాల్ తాగేవారిలో ఎంఏఎస్ఎల్‌డీ సాధారణంగా వచ్చే సమ స్య. అమెరికాలో గత 30 సంవత్సరాల్లో ఎన్ఏఎఫ్ఎల్‌డీ బాధితుల సంఖ్య దాదాపు 50% పెరిగింది. ప్రస్తుతం అక్కడి జనాభాలో దాదాపు 38% మంది ఈ వ్యాధిబారిన పడ్డట్టు పరిశోధనలు చెబుతున్నాయి.

**అపోహ వీడండి..**

చైనా సుజోలోని సూచో విశ్వవిద్యాలయానికి చెందిన అనుబంధ ఆసుపత్రి గ్రాడ్యుయేట్ విద్యార్థి, ప్రధాన అధ్యయన రచయిత లిహే లియు ఆశ్చర్యకరమైన ఫలితాలను వివరించారు. 'చక్కెర ఆధారిత తీపి పానీయాలపై చాలాకాలంగా అధ్యయనం జరుగుతోంది. అయితే డైట్ పానీయాలు ఆరోగ్యకరమైనవిగా జనం పరిగణిస్తున్నారు. ఇవి ఎంత మాత్రమూ సురక్షితం కాదు. మా అధ్యయనం ప్రకారం తక్కువ లేదా చక్కెర రహిత తీపి పానీయాలు రోజుకు ఒకే డబ్బా తీసుకున్నప్పటికీ మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ స్టిటోటిక్ లివర్ డిసీజ్ ప్రమాదం ఎక్కువగా పొంచి ఉందని తేలింది. డైట్ సోడాలు తీసుకోవడం వల్ల కాలేయ వ్యాధితో చనిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది'అని అన్నారు.

**నీటిని స్వీకరించడం వల్ల..**

చక్కెర లేదా డైట్ సోడాలకు బదులుగా మంచి నీటిని స్వీకరించడం వల్ల ఫలితాలు మారిపోయాయి. సోడాలకు బదులుగా నీరు తీసుకోవడం వల్ల వ్యాధి వచ్చే అవకాశం దాదాపు 13% తగ్గింది.

## 'ఫిరాయింపు'.. కొత్త మలుపు

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలపై విచారణ కోసం సుప్రీంకోర్టు విధించిన గడువు ముగిసినా స్పీకర్ చర్యలు తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఇటీవల మరోమారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానున్నది. అయితే విచారణ విస్తృతిని దృష్టిలో పెట్టుకొని విచారణ గడువు పెంచాలని స్పీకర్ కూడా సుప్రీంకోర్టును కోరినట్లు సమాచారం. కాగా, స్పీకర్ నోటీసులకు స్పందించని ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్)పై అనర్హత వేటుపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇదే జరిగితే రాష్ట్రంలో మరో రెండు అసెంబ్లీ స్థానాలకు కూడా ఉపఎన్నికలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు**

బీఆర్ఎస్ నుంచి గెలిచి 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్య 10 మంది ఎమ్మెల్యేలు (దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎం.సంజయ్ కుమార్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్) కాంగ్రెస్‌లో చేరినట్లు బీఆర్ఎస్ ఆరోపించింది. వారిని అనర్హులుగా ప్రకటించాలంటూ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్పీకర్ చర్యలు తీసుకోకపోవడంతో తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్ పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఈ ఏడాది జూలై 31న సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీం ఆదేశాల ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ 31లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ మినహా మిగతా 8 మంది ఎమ్మెల్యేలు స్పీకర్ నోటీసులకు స్పందించారు.

**రెండు విడతల్లో స్పీకర్ విచారణ**

ఎనిమిది మంది ఎమ్మెల్యేలను స్పీకర్ సారథ్యంలోని ట్రిబ్యునల్ రెండు విడతలుగా విచారణ జరిపింది. తొలి విడత విచారణలో భాగంగా సెప్టెంబర్, అక్టోబర్‌లలో ఐదు రోజులపాటు ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ట్రిబ్యునల్ విచారించింది. అయితే తాము పార్టీ మారలేదని.. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని వారు వాదించారు. మరోవైపు సుప్రీంకోర్టు విధించిన గడువులోగా నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తవగా పిటిషన్ల విస్తృతిని దృష్టిలో పెట్టుకొని మరో 8 వారాల గడువు కోరుతూ స్పీకర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిసింది. ఈలోగా రెండో విడతలో మరో నలుగురు ఎమ్మెల్యేల విచారణ షెడ్యూల్‌ను స్పీకర్ ప్రసాద్ కుమార్ విడుదల చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 14, 15 తేదీల్లో ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, ఎం.సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీని పిటిషనర్ల తరపు న్యాయవాదులు ప్రశ్నించారు. దీంతో మొత్తం 8 మంది ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది. ఈ నేపథ్యంలో వారిపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే ఉత్కంఠ నెలకొంది.

## ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లండి

-మొదటిపేజీ తరువాయి

ముందున్న మార్గమని నిపుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ పెద్దలు, ప్రభుత్వాధినేతలు కూడా ఇదే దిశగా యోచిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జారీ చేసిన జీవో (9)ను ప్రభుత్వం నిలుపుదల చేయక తప్పదని అంటున్నారు. దీంతో ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్ల కోటానే వర్తింపజేసే అవకాశాలున్నాయి. దీనిపై క్యాబినెట్ నుంచి ఏదైనా నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నారు.

**ప్రజా పాలన విజయోత్సవాలు..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఈ డిసెంబరు 7 నాటికి రెండేళ్లు పూర్తి కానుంది. దీంతో డిసెంబరు మొదటి వారంలో ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనుంది. అందుకే ఈ ఉత్సవాల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు విడుదల చేయాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ప్రభుత్వం కోరనుందని చెబుతున్నారు. ఉత్సవాల సందర్భంలో షెడ్యూలు వెలువడితే ప్రజలు, పార్టీ గ్రామీణ క్యాడర్ మొత్తం ఎన్నికల్లో తలమునకలవుతారని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ డిసెంబరులో ప్రారంభమవుతుందని తెలుస్తోంది. మరోవైపు ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం డిసెంబరు 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'ను నిర్వహించనుంది. దీనికి దేశ విదేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరు కానున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. 9న 'తెలంగాణ రైజింగ్ – 2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తారు.

**రాష్ట్ర భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్..**

డిసెంబరు 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవిష్యత్తుకు ఒక రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించనున్నారు. రెండు రోజుల సదస్సులో తెలంగాణ రైజింగ్–2027 డాక్యుమెంట్ గురించి ప్రతినిధులకు వివరించనున్నారు. ఈ సందర్భంగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకునే అవకాశముంది. ఈ ప్రజా పాలన వియోజత్సవాల ప్రణాళిక ఖరారు, సదస్సు నిర్వహణ, విదేశీ ప్రతినిధులకు సౌకర్యాలు, భద్రత, ఏర్పాట్లపై క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పూర్తికావడంతో ఈ నెల 14తో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో ఇన్ని రోజులపాటు పెండింగ్‌లో ఉన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నాయి. గిగ్ వర్కర్ల ముసాయిదాపైనా క్యాబినెట్ చర్చిస్తుందని సమాచారం.

## ఓడినా కేటీఆర్‌లో అహంకారం తగ్గలేదు



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరిపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఉప ఎన్నికలో చిత్తుగా ఓడిపోయినా కేటీఆర్‌లో అహంకారం ఇసుమంతైనా తగ్గలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ఫేక్ సర్వేల పేరుతో మైండ్ గేమ్‌లు ప్లే చేసినా జనం ఛీ కొట్టారని విమర్శించారు. "కేటీఆర్.. ఒక ఎన్నిక కాదు, ప్రతి ఎన్నికల్లో నీ పార్టీని చిత్తు చిత్తు చేశాం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో గాడిది గుడ్డు అయినా కేటీఆర్‌కు బుద్ధి రావడం లేదు. కర్మ ఈజ్ బ్యాక్ అని నీ చెల్లెలే చెపుతోంది" అంటూ శనివారం ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. కేటీఆర్ ఒక్కడితో బీఆర్ఎస్ పతనం ఖాయమన్నారు. బీసీలు అంటే కేటీఆర్‌కు చులకన అని, మాగంటి గోపీనాథ్ తల్లి చేసిన ఆరోపణలకు కూడా ఆయన సమాధానం చెప్పలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వస్తే బుల్డోజర్ వస్తది అన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ.. బుల్డోజర్ వచ్చి కారును ఈడ్చుకుంటూ పోయిందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ డ్రామా ప్రచారం, బీఆర్ఎస్ నేతల ఆహంకారపూరిత మాటలను ప్రజలు తిప్పికొట్టారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు.

# గిరిజన యోధులను విస్మరించారు

గాంధీనగర్

దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనులు చిరస్మరణీయమైన పాత్ర పోషించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. కానీ, 60 ఏళ్లపాటు అధికారం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ మన గిరిజన యోధులను ఏనాడూ పట్టించుకోలేదని, పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. గిరిజనుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని తప్పుపట్టారు. స్వాతంత్ర్య పోరాట ఘనత 'కొన్ని కుటుంబాలకే' దక్కాలన్నదే కాంగ్రెస్ అసలు ఉద్దేశమని విమర్శించారు. గిరిజన వీరుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా శనివారం గుజరాత్ రాష్ట్రం నర్మదా జిల్లాలోని దెడియాపాద పట్టణంలో నిర్వహించిన 'జనజాతీయ గౌరవ్ దివస్'లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. రూ.9,700 కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.2,320 కోట్లతో నిర్మించే 50 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా ఉన్నాయి. అలాగే ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, ధర్తీ%-%ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కింద నిర్మించిన లక్ష ఇళ్ల గృహ ప్రవేశాన్ని వర్చువల్‌గా నిర్వహించారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... దేశ ప్రతిష్ట, ఆత్మగౌరవం, స్వాతంత్ర్యాన్ని కాపాడే విషయంలో ఎల్లప్పుడూ గిరిజన బిడ్డలే ముందంజలో ఉంటున్నారని ప్రశంసించారు. అడవి బిడ్డల నుంచి ఎంతోమంది స్వాతంత్ర్య పోరాట యోధులు ఉద్భవించారని గుర్తుచేశారు. గుజరాత్‌లో గోవింద్ గురు, రూప్‌సింగ్ నాయక్, మోతీలాల్ తేజావత్ వంటి గిరిజనులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. ఈ ఉద్యమంలో లెక్కలేనన్ని అధ్యాయాలు గిరిపుత్రుల ధైర్యసాహసాలతో నిండిపోయాయని అన్నారు.

**న్యాయం చేయాలని సంకల్పించాం**

"దేశ స్వేచ్ఛ కోసం రక్తం చిందించిన గిరిజనులకు తగిన గుర్తింపు దక్కలేదు. కొందరి కుట్రల కారణంగా వారు తెరవెనుకే ఉండిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పాలకులు గిరిజనుల త్యాగాలను, అంకితభావాన్ని పూర్తిగా విస్మరించారు. 2014 కంటే ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ స్మరించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆయనకు గౌరవం దక్కింది. జార?ండ్‌లో బిర్సా ముండా ఇంటిని సందర్శించిన మొట్టమొదటి ప్రధానమంత్రిని నేనే.

జనజాతీయ గౌరవ్ దివస్ అనేది గిరిపుత్రులకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవడానికి దక్కిన అవకాశం. అడవి బిడ్డల పట్ల కాంగ్రెస్ నిర్వాకాలు ఏమిటో ప్రజలు తెలుసుకోవాలి. గిరిజనులకు శ్రీరాముడితో అనుబంధం ఉంది. వారు శ్రీరాముడి కాలానికి చెందినవారు. అయినా ఆ సంగతి కాంగ్రెస్ ప్రభుత్వాలకు పట్టలేదు. వారి జీవితాలను మెరుగుపర్చాలని ఏనాడూ ఆలోచించలేదు. మేము గిరిజనుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. వారికి న్యాయం చేకూర్చాలని సంకల్పించాం. గిరిజనుల కోసం కేంద్రంలో ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత అటల్ బిహారీ వాజ్‌పేయిదే.

**నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం**

మేరీ కోమ్, దుతీ చంద్, బైచుంగ్ భూటియా వంటి గిరిజన యువతీ యువకులు అంతర్జాతీయ వేదికపై మన దేశ కీర్తి ప్రతిష్టలను పెంచారు. గిరిజన ప్రాంతాల నుంచి ఎంతోమంది క్రీడాకారులు వస్తుండడం సంతోషంగా ఉంది. పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తున్నారు. ఇటీవల మహిళల క్రికెట్ ప్రపంచ్ కప్ సాధించిన మన క్రీడాకారుల బృందంలో ఒక గిరిజన బిడ్డ కూడా ఉండడం గర్వకారణం. మన ప్రభుత్వం గిరిజనుల్లో నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహిస్తోంది. అణగారిన వర్గాలకు సైతం అందరితోపాటు సమాన అవకాశాలు దక్కాలి. అందుకోసం నిరంతరం శ్రమిస్తున్నాం. గత ఐదేళ్లలో మోడల్ గిరిజన పాఠశాలల నిర్మాణానికి రూ.18,000 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేశాం. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఫలితంగా గిరిజన పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య ప్రతిఏటా భారీగా పెరుగుతోంది" అని ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

**పండోరి మాత ఆలయంలో పూజలు**

నర్మదా జిల్లాలోని దేవమోగ్రా గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవం పండోరి మాత ఆలయాన్ని ప్రధానమంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు సూరత్ నగరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముంబై%-%అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ పురోగతిని మోదీ సమీక్షించారు.

**బిర్సా ముండాకు నివాళులు**

స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన విప్లవకారుడు భగవాన్ బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా ప్రధాని మోదీ శనివారం ఘనంగా నివాళులర్పించారు. పరాయి పాలకుల దౌర్జన్యాలపై ఆయన సాగించిన పోరాటాలు, చేసిన త్యాగాలు ప్రతి తరానికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ఉద్ఘాటించారు. బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ్ దివస్'గా దేశమంతటా నిర్వహించారు.

# ఆసియా పసిఫిక్‌లో కీలకంగా భారత్

బ్యాంకాక్

ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో విమానయాన రంగ వృద్ధికి భారత్, చైనా కీలకంగా నిలుస్తున్నాయని అసోసియేషన్ ఆఫ్ ఆసియా పసిఫిక్ ఎయిర్‌లైన్స్ (ఏఏపీఏ) వెల్లడించింది. ప్యాసింజర్, కార్గోలకు డిమాండ్ నెలకొన్న నేపథ్యంలో 2026లో కూడా పరిశ్రమ వృద్ధి సానుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు ఏఏపీఏ డైరెక్టర్ జనరల్ సుభాష్ మీనన్ తెలిపారు. ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఎయిర్ ట్రాఫిక్ 10 శాతం పెరిగిందని వివరించారు. 2025 తొలి ఆరు నెలల్లో భారత్ నుంచి విదేశాలకు వెళ్లే, వచ్చే ప్రయాణికుల సంఖ్య 16 శాతం వృద్ధి చెందిందని 69వ అసెంబ్లీ ఆఫ్ ప్రెసిడెంట్స్ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశీ మార్కెట్ విస్తరించేందుకు భారీగా అవకాశాలు ఉన్నాయని చెప్పా రు. చారిత్రకంగా చూస్తే భారతీయ విమానయాన దిగ్గజం ఎయిరిండియా చాలా కీలకమైనదని, అది నిలదొక్కుకోవడానికి కాస్త సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని మీనన్ చెప్పారు. సరఫరా వ్యవస్థపరంగా అంతరాయాలు ఎదుర్కొంటున్నప్పటికీ ఆసియా పసిఫిక్ ఎయిర్‌లైన్స్ డిమాండ్‌కి తగ్గ స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఆయ న పేర్కొన్నారు. ఏఏపీఏలో ఎయిరిండియా సహా 18 విమానయాన సంస్థలకు సభ్యత్వం ఉంది.

**నాలుగు తీర్మానాల ఆమోదం..**

సదస్సు సందర్భంగా ఏఏపీఏ నాలుగు తీర్మానాలను ఆమోదించింది. సరఫరా వ్యవస్థపరమైన సవాళ్లను అధిగమించడం, విమానాల్లో లిథియం బ్యాటరీలను తీసుకెళ్లడం, పన్నులు..చార్జీలు, పర్యావరణహితమైన విధంగా ఏవియేషన్ కార్యకలాపాలు సాగించడంలాంటి అంశాలు వీటిలో ఉన్నాయి. ప్రాంతీయంగా ఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్) కార్యకలాపాలు పెరిగేలా నియంత్రణ సంస్థలు చర్యలు తీసుకోవడం, తయారీ సామర్థ్యాలు పెంచుకునేందుకు ఊతమివ్వడం, నిర్దిష్ట పెట్టుబడులకు ప్రోత్సాహకాలివ్వడంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని ఏఏపీఏ కోరింది. అలాగే పునర్వినియోగానికి పనికొచ్చే ఎయిర్‌క్రాఫ్ట్ మెటీరియల్స్‌ను రీసైకిల్ చేసేలా సర్క్యులర్ ఎకానమీ విధానాలను అమల్లోకి తేవొచ్చని పేర్కొంది.

**ఎయిర్‌లైన్స్‌కి అండగా ఉండాలి: ఐఏటీఏ**

సరఫరా వ్యవస్థపరమైన సవాళ్లతో విమానాల డెలివరీలకు అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఎయిర్‌లైన్స్‌కి విమానయాన పరిశ్రమలోని వివిధ విభాగాలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్‌ష్ తెలిపారు. టారిఫ్‌లు, ఇతరత్రా అంశాల కారణగా విమానాల తయారీ సంస్థలు (ఓఈఎం) ధరలు పెంచే యోచనలో ఉన్నట్లు వస్తున్న వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎయిర్‌లైన్స్ మార్జిన్లు చాలా తక్కువగా ఉంటాయని, మరోవైపు ఓఈఎంల మార్జిన్లు అధిక స్థాయిలో ఉంటాయని వాల్‌ష్ తెలిపారు. మిగతా వర్గాలు లాభాలార్జించడంపై తమకే అభ్యంతరం లేదు కానీ పరిశ్రమలో సమతౌల్యత అవసరమని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు, ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సరఫరా వ్యవస్థపై టారిఫ్‌లు ప్రతికూల ప్రభావం చూపుతాయని సుభాష్ మీనన్ చెప్పారు. వీటి వల్ల విమానయాన సంస్థల ఇంధనేతర వ్యయాలు కూడా పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. టారిఫ్‌ల వల్ల ఇటు సరఫరా, అటు డిమాండ్ మీద ప్రభావం పడుతుందన్నారు. కన్సల్టింగ్ సంస్థ ఆలివర్ వైమాన్‌తో కలిసి ఐఏటీఏ నిర్వహించిన అధ్యయనం ప్రకారం సరఫరా వ్యవస్థ సవాళ్ల కారణంగా 2025లో అంతర్జాతీయంగా ఎయిర్‌లైన్స్ పరిశ్రమపై 11 బిలియన్ డాలర్ల మేర ప్రతికూల ప్రభావం పడనుంది. అక్టోబర్‌లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఇంధనం అధికంగా వాడాల్సి రావడం, అదనపు మెయింటెనెన్స్, మరింత ఎక్కువగా ఇంజిన్లను లీజుకు తీసుకోవడంలాంటి అంశాలపై విమానయాన సంస్థలు గణనీయంగా వెచ్చించాల్సి రానుంది.

**20 ఏళ్లలో 19,560 విమానాలు అవసరం: ఎయిర్‌బస్ అంచనాలు**

వచ్చే 20 ఏళ్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 19,560 చిన్న, పెద్ద విమానాలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నట్లు విమానాల తయారీ దిగ్గజం ఎయిర్‌బస్ వెల్లడించింది. అంతర్జాతీయంగా 20 ఏళ్లలో 42,520 విమానాలు అవసరం కానుండగా, ఇది అందులో దాదాపు సగమని వివరించింది. భారత్, చైనాలో విమానయానానికి డిమాండ్ పెరుగుతుండటం ఇందుకు ప్రధాన కారణమని ఎయిర్‌బస్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీ చెప్పారు. ప్రాంతీయంగా ప్యాసింజర్ల సంఖ్య ఏటా 4.4 శాతం వృద్ధి చెందనుందని, ఇది అంతర్జాతీయ సగటు 3.6 శాతం కన్నా అధికమని వివరించారు. ఆసియా%-%పసిఫిక్‌లో సరికొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని స్టాన్లీ పేర్కొన్నారు. ప్రయాణికుల సంఖ్య పెరుగుదల, నెట్‌వర్క్ విస్తరణ, చౌక విమానయాన సంస్థల రాక, మౌలిక సదుపాయాలు మెరుగుపడటం మొదలైనవి విమానయాన వృద్ధికి దోహదపడే అంశాలని చెప్పారు.

**కొత్తతరం విమానాలతో 25 శాతం ఇంధనం ఆదా..**

తమ కొత్త తరం వైడ్%-%బాడీ విమానాలు 25 శాతం మేర ఇంధనాన్ని ఆదా చేస్తాయని, కర్బన ఉద్గారాలను కూడా ఆ మేరకు తగ్గిస్తాయని ఎయిర్‌బస్ తెలిపింది. ఏఏపీఏ సదస్సు సందర్భంగా ఎయిర్‌బస్ వెల్లడించిన అంచనాల ప్రకారం ఆసియా పసిఫిక్‌లో వచ్చే రెండు దశాబ్దాల్లో 3,500 పెద్ద విమానాలు అవసరం కానున్నాయి. ఇది అంతర్జాతీయంగా పెద్ద విమానాలకున్న డిమాండ్‌లో సుమారు 43 శాతం. మరోవైపు, ప్రాంతీయంగా 16,100 చిన్న విమానాలు కావాల్సి ఉంటుంది. గ్లోబల్ డిమాండ్‌లో దాదాపు 47 శాతం. దాదాపు 32 శాతం విమానాలు పాత మోడల్స్ స్థానాన్ని భర్తీ చేయనుండగా, మిగతావి ఫ్లీట్ విస్తరణకు ఉపయోగపడనున్నాయి.


# ఆధార్ పౌరసత్వ రుజువు కాదు!

న్యూఢిల్లీ

ఓటరు జాబితాలో పేరు నమోదు ప్రక్రియలో ఆధార్ వినియోగంపై తలెత్తిన సందిగ్ధానికి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తెరదించింది. ఆధార్‌ను పౌరసత్వానికి రుజువుగా ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించడం లేదని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. ఆధార్ చట్టం, కోర్టు తీర్పుల మేరకే నడుచుకుంటున్నామని, అది కేవలం గుర్తింపు ధ్రువీకరణ పత్రం మాత్రమేనని పేర్కొంది. కొత్త ఓటర్ల నమోదు కోసం ఉద్దేశించిన ఫారం%-%6లో పుట్టిన తేదీకి రుజువుగా ఆధార్ కార్డును ఉపయోగించడాన్ని నిరోధించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ వేసిన పిటిషన్‌కు ఈసీ ఈ మేరకు తన స్పందనను తెలిపింది.

**ఈసీ అఫిడవిట్‌లో ముఖ్యాంశాలు**

కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి సంతోష్ కుమార్ దూబే దాఖలు చేసిన ఈ అఫిడవిట్‌లో పలు కీలక చట్టపరమైన అంశాలున్నాయి. ఎన్నికల (సవరణ) చట్టం%-% 2021 ద్వారా ప్రజా ప్రాతినిధ్య చట్టం%-% 1950లోని సెక్షన్ 23కు సవరణలు చేశామని ఈసీ గుర్తు చేసింది. ఈ సవరణ ముఖ్య ఉద్దేశం ఒకే వ్యక్తి వేర్వేరు ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకోవడాన్ని అరికట్టడమేనని స్పష్టం చేసింది. ఈ సవరణ ఆధారంగానే 2022 జూన్ 17 నుంచి ఫారం%-%6లో




మార్పు లు చేసినట్లు తెలిపింది. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 23(4) ప్రకారం, ఆధార్‌ను కేవలం గుర్తింపు రుజువుగా మాత్రమే పరిగణిస్తున్నామంది.

**యూఐడీఏఐ స్పష్టత**

ఆధార్ అనేది పౌరసత్వం, నివాసం లేదా పుట్టిన తేదీకి రుజువు కాదని యూఐడీఏఐ స్వయంగా 2023 ఆగస్టు 22న జారీ చేసిన కార్యాలయ మెమోరాండంలో స్పష్టం చేసిందని ఈసీ కోర్టు దృష్టికి తెచ్చింది. 2016 నాటి ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 కూడా ఆధార్ నంబర్‌ను పౌరసత్వానికి లేదా నివాసానికి రుజువుగా భావించరాదని స్పష్టంగా చెబుతోందని వివరించింది.

**కోర్టు తీర్పుల ప్రస్తావన**

ఆధార్‌ను పుట్టిన తేదీకి రుజువుగా పరిగణించలేమని చెబుతూ ఈసీ పలు న్యాయస్థానాల తీర్పులను కూడా ప్రస్తావించింది. అందులో 2022 బాంబే హైకోర్టు, 2024, 2025లో సుప్రీంకోర్టులో జరిగిన వేరువేరు విచారణలు ఉన్నాయి. ముఖ్యంగా సుప్రీం ఆదేశాల మేరకు, 2025 సెప్టెంబర్ 9నే అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ఈసీ తెలిపింది. 'బిహార్ రాష్ట్ర సవరించిన ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపుల కోసం ఆధార్ చట్టం%-%2016లోని సెక్షన్ 9, ప్రజా ప్రాతినిధ్య చట్టం%-%1950లోని సెక్షన్ 23(4) ప్రకారం ఆధార్ కార్డును కేవలం గుర్తింపు రుజువుగా మాత్రమే వాడాలి, పౌరసత్వ రుజువుగా పరిగణించరాదు'అని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసినట్లు పేర్కొంది. ఫారం%-%6లో ఆధార్ వినియోగాన్ని పుట్టిన తేదీ రుజువుగా నిరోధించాలన్న పిటిషనర్ అభ్యర్థనపై ఈసీ స్పందిస్తూ... ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలు ఆధార్ వినియోగాన్ని కేవలం గుర్తింపు ప్రయోజనాలకే పరిమితం చేశాయని, తమ సూచనలు కూడా ఈ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నాయని తేల్చి చెప్పింది. కాగా, గత వారం ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెల్సింది. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 23(4) ఆధార్‌ను గుర్తింపు రుజువుగా అనుమతించినంత కాలం, ఫారం%-%6లో దాని వినియోగాన్ని పూర్తిగా నిరోధించలేమని, యూఐడీఏఐ జారీ చేసిన నోటిఫికేషన్ చట్టబద్ధమైన నిబంధనను అధిగమించలేదని కోర్టు అభిప్రాయపడినట్లు సమాచారం.

## దివిసీమను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దటం అభినందనీయం

- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్




మోపిదేవి, మహానగర్

దివిసీమను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దటం అభినందనీయం అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డ వచ్చిన ఆలపాటి రాజా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుతో కలిసి మోపిదేవి వార్పులోని ఇరిగేషన్ శాఖ గార్డెన్ సందర్శించారు. ఐ లవ్ దివిసీమ బోర్డు వద్ద ఫోటో దిగారు. దివిసీమ ముఖద్వారాన్ని సందర్శకులకు ఆహ్లాదకరంగా మార్చిన బుద్ధప్రసాద్ కృషిని అభినందించారు. నియోజకవర్గం ఆధ్యాత్మిక, చారిత్రక, బౌద్ధ, సాహిత్య కళా రంగాల్లో పర్యాటక అభివృద్ధి సాధిస్తే నియోజకవర్గ ప్రజలకు ఉపాధి, వ్యాపార, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆలపాటి అన్నారు. అనంతరం, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి వార్పు వద్ద చేపట్టాల్సిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కరకట్ట పక్కన ఖాళీగా ఉన్న ఇరిగేషన్ స్థలాన్ని శుభ్రం చేయించి, శిలాఫలకాలకు, పెద్ద చెట్లకు శోభ కలిగేలా పూలమొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఇరిగేషన్ శాఖ డీఈఈ బీబీఎస్ గణపతి, ఏఈఈ పొన్నూరు రవితేజ, పంచాయతీ ఈఓ అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి ఆరాధనే కార్తీక వన సమారాధన



అవనిగడ్డ, మహానగర్

కార్తీక వన సమారాధన ప్రకృతి ఆరాధన ప్రాముఖ్యత గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం అవనిగడ్డ మండలం పులిగడ్డలోని జలవనరుల శాఖ అతిథి గృహంలో కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి ఉసిరి చెట్లకు పూజలు చేశారు. ఇరిగేషన్ ఎస్ఈ ఆర్.మోహనరావుతో కలిసి వన భోజనం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఈఈ రావెళ్ల రవికిరణ్, డీసీ చైర్మన్లు బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, నిడమానూరు దిలీప్ కుమార్, ఇరిగేషన్ శాఖ డీఈఈలు బీబీఎస్ గణపతి, అపర్ణ, ఆర్సీ డీఈఈ గోపినాధ్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, నీటి సంఘాల అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, దాసినేని శ్రీను, కూటమి నాయకులు బండే రాఘవ, కొల్లూరి వాసు, మేడికొండ విజయ్, గుంటూరు వినయ్, ఏఈఈలు పొన్నూరు రవితేజ, విన్నకోట రాంకుమార్, దోవారి విజయ్, తానేటి ప్రసాద్, టీసీలు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు వచ్చినా సీట్లు రాలే!

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్%-%రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) కూటమి ఘోరంగా పరాజయం పాలయ్యింది. మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ యువనేత తేజస్వీ యాదవ్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. విపక్ష కూటమి తరపున అంతా తానై వ్యవహరించారు. రాష్ట్రమంతటా విస్తృతంగా పర్యటించారు. ప్రచారంలోనూ చురుగ్గా పాల్గొన్నారు. పలు హామీలు ఇస్తూ ప్రజలను ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. తేజస్వీ సభలకు జనం పోటెత్తారు. తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ నీడ నుంచి ఆయన బయటకు వచ్చినట్లే కనిపించింది. ఎన్నికల్లో కష్టపడి పనిచేసినప్పటికీ ఓటమి తప్పకపోవడం ఆర్జేడీ శ్రేణులను నిరాశకు గురిచేసింది. ఈ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గాను పొత్తులో భాగంగా 143 స్థానాల్లో పోటీ చేసిన ఆర్జేడీ కేవలం 25 స్థానాలు గెల్చుకుంది. అయితే, మిగతా పార్టీల కంటే ఆర్జేడీకే అత్యధికంగా ఓట్లు రావడం గమనార్హం. పోలైన మొత్తం ఓట్లలో ఆ పార్టీకి ఏకంగా 23 శాతం ఓట్లు లభించాయి. బీజేపీ, జేడీ(యూ)లకు ఇన్ని ఓట్లు రాలేదు. ఓట్ల శాతం పరంగా చూస్తే ఏకైక అతిపెద్ద పార్టీగా ఆర్జేడీ అవతరించింది. ఆ పార్టీ 2020 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో 75 సీట్లు గెల్చుకొని, 23.11 శాతం ఓట్లు దక్కించుకుంది. అంటే ఈసారి సీట్ల సంఖ్య తగ్గినా, ఓట్ల శాతం స్వల్పంగా మాత్రమే తగ్గినట్లు స్పష్టమవుతోంది. ఆర్జేడీ పట్ల జనాదరణలో మార్పు రాలేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

**తేజస్వీ యాదవ్ పార్టీకి 1.15 కోట్ల ఓట్లు**

ఆర్జేడీ ఓట్ల పరంగా కరోడ్‌పతిగా నిలిచింది. ఈ ఎన్నికల్లో 1,15,46,055 ఓట్లు సాధించింది. 101 సీట్లలో పోటీ చేసి, 89 సీట్లు కైవసం చేసుకొని ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచిన బీజేపీకి దక్కిన ఓట్లు కేవలం 20.08 శాతం. 2020లో 19.46 శాతం ఓట్లు లభించగా, ఈసారి స్వల్పంగా పెరిగాయి. బీజేపీకి మొత్తం 1,00,81,143 ఓట్లు దక్కాయి. బీజేపీ మిత్రపక్షం, సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్(యునైటెడ్) 101 సీట్లలో పోటీ చేసి, 85 సీట్లు తన ఖాతాలో వేసుకుంది. ఆ పార్టీకి 19.25 శాతం ఓట్లు(96,67,118) వచ్చాయి. 2020లో 15.39 శాతం ఓట్లు రాగా, ఇప్పుడు 3.86 శాతం పెరిగాయి. నితీశ్ కుమార్ ప్రజా వ్యతిరేకతను అధిగమించడంతోపాటు ఓట్ల శాతాన్ని మెరుగుపర్చుకోవడం విశేషం. చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని లోక్ జనశక్తి పార్టీ(రామ్‌విలాస్), హిందుస్తానీ అవామీ మోర్చా(సెక్యులర్), రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలకు వచ్చిన ఓట్లు కూడా కలిపితే జాతీయ ప్రజాస్వామ్య కూటమి(ఎన్డీయే)కు దక్కిన మొత్తం ఓట్లు దాదాపు 47 శాతం. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాగట్‌బంధన్‌కు దక్కిన మొత్తం ఓట్లు 35.89 శాతం. రెండు కూటముల మధ్య ఓట్ల తేడా 11.11 శాతంగా తెలుస్తోంది.

**ఎక్కువ సీట్లలో పోటీ చేయడం వల్లే..**

ఆర్జేడీ ఓట్ల శాతం భారీగా ఉన్నప్పటికీ సీట్లు పెరగలేదు. ఎన్నికల్లో ఒక పార్టీ లేదా ఒక అభ్యర్థికి మొత్తం ఎన్ని ఓట్లు వచ్చాయో ఓట్ల శాతాన్ని బట్టి నిర్ధారించవచ్చు. ప్రజాదరణ ఏ స్థాయిలో ఉందో అంచనా వేయడానికి ఓట్ల శాతం తోడ్పడుతుంది. ఆర్జేడీ పాలన జంగిల్‌రాజ్ అంటూ ప్రత్యర్థులు పదేపదే నిందలు వేసినప్పటికీ ఆ పార్టీ పట్ల ప్రజాభిమానం చెక్కుచెదరలేదు. ఆర్జేడీ తాను పోటీ చేసిన చాలా నియోజకవర్గాల్లో రెండో స్థానంలో నిలిచింది.

# బిజినెస్

## యాపిల్‌ను వీడనున్న టిమ్ కుక్.. ఆయన తర్వాత సీఈవో ఎవరు..?



ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ, ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్ ను టిమ్ కుక్ త్వరలోనే వీడే అవకాశం కనిపిస్తోంది. టిమ్ కుక్ ఈ నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన యాపిల్ సీఈవో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలుస్తోంది. దీంతో టిమ్ కుక్ తర్వాత యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? అన్న చర్చ మొదలైంది. టిమ్ కుక్ వారసుడిగా ఎవరు రానున్నారు..? అన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో సీఈవో రేసులో సంస్థలో పనిచేస్తున్న జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జాన్ ప్రస్తుతం యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. టిమ్ కుక్ తర్వాత ఆ అత్యున్నత పదవిని చేపట్టబోయే వ్యక్తి జాన్ టర్నస్‌గా ప్రచారం జరుగుతోంది. జాన్ దాదాపు 24 సంవత్సరాలుగా యాపిల్‌లో ఉంటూ.. కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. యాపిల్ సీఈవోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిక్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే. 2011లో టిమ్ కుక్ యాపిల్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో ఎంతో కృషి చేశారు. ఆయన నాయకత్వంలో కంపెనీ తన ఉత్పత్తి శ్రేణిని భారీగా విస్తరించింది. టిమ్ కుక్ యాపిల్ ఆపరేషనల్ మాస్టర్ మైండ్ అయితే.. జాన్ టర్నస్ హార్డ్‌వేర్ ఆర్కిటెక్ట్. టర్నస్ 2001 లో యాపిల్‌లో చేరారు. ఆయనకు టిమ్ కుక్ దగ్గర మంచి పేరు ఉంది. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశం గురించి టిమ్ కుక్ ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

## వైద్య ప్రమాణాలను మెరుగుపర్చండి



అన్ని దవాఖానలు, బీమా సంస్థలు వైద్య ప్రమాణాలను మెరుగుపర్చాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించింది. దేశంలోని ప్రముఖ దవాఖానలు, ప్రధాన బీమా సంస్థల ప్రతినిధులతోపాటు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, భారతీయ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్‌తో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అధ్యక్షతన గురువారం ఓ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల ఎక్స్ఛేంజ్‌ను వేగవంతం చేయడం, నగదురహిత క్లెయిమ్‌ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడటంతోపాటు, కామన్ ఎంపానెల్‌మెంట్ నిబంధనల్ని పాటిస్తూ ప్రామాణిక వైద్యచికిత్స ప్రోటోకాల్స్‌ను రూపొందించాలని ఆయా రిప్రజెంటేటివ్‌లకు నాగరాజు సూచించినట్టు శుక్రవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య రంగంలో పెరుగుతున్న ఖర్చులు, ప్రీమియం ధరలపైనా చర్చ జరిగింది. ఈ క్రమంలోనే ఆరోగ్య సంరక్షణ సేవలు అందరికీ అందుబాటు ధరల్లో లభించేందుకు కృషి చేయాలని ఫైనాన్స్ మినిస్ట్రీ కోరింది. ఆరోగ్య బీమా పాలసీదారులకు పారదర్శక, ప్రభావవంతమైన సేవలు అందించాలని బీమా సంస్థలకు నాగరాజు సూచించారు. దవాఖానలు, బీమా సంస్థలు పరస్పర సహకారంతో పనిచేయాలని కూడా కోరారు.

# కుప్పకూలిన క్రిప్టో మార్కెట్



క్రిప్టో కరెన్సీ గురించి తెలిసే ఉంటుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకట్టుకుంది. దీనిని భౌతికంగా అందుబాటులో లేని వర్చువల్ లేదా డిజిటల్ కరెన్సీగా చెప్పొచ్చు.ఇది పూర్తిగా ఎలక్ట్రానిక్ రూపంలోనే అందుబాటులో ఉంటుంది. సెంట్రల్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వాలు వంటి వాటి నియంత్రణలో కూడా ఉండదు. ఇది ఇంకా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. ఈ బిట్ కాయిన్ ధర గత కొన్నేళ్లలో విపరీతంగా పెరిగింది. భారత కరెన్సీలో చూస్తే గత నెలలోనే (అక్టోబర్ 6న) ఇది రూ. 1.10 కోట్లు కూడా దాటింది. అక్కడి నుంచి ఇప్పుడు భారీగా పతనం అవుతోంది. ఇవాళ శుక్రవారం రోజు కూడా ధర ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారు నష్టపోతున్నారని చెప్పొచ్చు. తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో బిట్ కాయిన్ ధర ఇవాళ 4 శాతానికిపైగా పడిపోయి లక్ష డాలర్ల దిగువకు చేరింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో (నవంబర్ 14 రాత్రి 8.30 గంటలకు) ఇది 95 వేల డాలర్ల స్థాయిలో కదలాడుతోంది. భారత కరెన్సీలో చూస్తే ఇది ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో రూ. 4 లక్షలకుపైగా తగ్గి రూ. 84 లక్షల స్థాయిలో ఉంది. అక్టోబర్ 6న గరిష్టాల దగ్గర్నుంచి చూస్తే ఇది ఏకంగా రూ. 25 లక్షలకుపైగా పడిపోయింది. మే నెల తర్వాత బిట్ కాయిన్‌కు ఇదే కనిష్ట ధర. అంటే 6 నెలల కనిష్టానికి పడిపోయిందని చెప్పొచ్చు. ఇక క్రిప్టో మార్కెట్లో చూస్తే అక్టోబర్ ప్రారంభం నుంచి ఏకంగా రూ. 450 బిలియన్ డాలర్లకుపైగా (రూ. 40 లక్షల కోట్ల వరకు) ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతకుముందు అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి గెలిచిన తర్వాత బిట్ కాయిన్ ధర విపరీతంగా పెరిగింది. స్పాట్ బిట్ కాయిన్ ఈటీఎఫ్ ల నుంచి 278 మిలియన్ డాలర్ల నిధులు బయటికి పోవడం క్రిప్టో మార్కెట్‌పై ఒత్తిడి పెంచడంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గుముఖం పట్టింది. ప్రాఫిట్ బుకింగ్‌కు పాల్పడటం కూడా ధర భారీగా తగ్గేందుకు కారణమైంది. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి మరో ప్రధాన కారణంగా నిలిచింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్.. వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు తగ్గుముఖం పట్టాయి. రేట్ల తగ్గింపునకు మరికొంత కాలం పట్టొచ్చని ఫెడ్ అధికారులు కామెంట్స్ చేశారు. దీంతో బిట్ కాయిన్ ధర భారీగా తగ్గింది. యూఎస్ ఈక్విటీ మార్కెట్లలో అస్థిరత సహా కీలక ఆర్థిక నివేదికలు ఆలస్యం కావడం వల్ల కూడా.. పెట్టుబడిదారులు ఎక్కువ రిస్క్ ఉండే ఆస్తుల నుంచి తమ నిధుల్ని ఉపసంహరించుకుంటున్నారు.

## డిజిటల్ డేటాకు మరింత రక్షణ..

# డీపీడీపీ నిబంధనలు నోటిఫై చేసిన కేంద్రం



ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచారమే అత్యంత కీలకం. ఒకరి వ్యక్తిగత వివరాలు తెలిస్తే చాలు సైబర్ మోసగాళ్లు బురిడి కొట్టించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారు. పూర్తిగా డేటాపై ఆధారపడి జీవిస్తున్న ప్రపంచంలో వ్యక్తుల సమాచారానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్రప్రభుత్వం 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డీపీడీపీ)'ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి శుక్రవారం ప్రభుత్వం నిబంధనలను విడుదల చేసింది. ఈ చట్టం చాలా కఠినంగా ఉండనుంది. వ్యక్తిగత సమాచారం లీక్ చేసిన కంపెనీలకు ఏకంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. తాజాగా నోటిఫై చేసిన నిబంధనల ప్రకారం, దేశంలో 2 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఈ-కామర్స్ కంపెనీలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, 50 లక్షలకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉన్న ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు తమ యూజర్లు మూడేళ్లుగా లాగ్-ఇన్ అవ్వకపోవడం లేదా సేవలను ఉపయోగించకపోతే వారి వ్యక్తిగత డేటాను తొలగించాలని ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వారి వ్యక్తిగత డేటా తొలగిస్తున్నట్టుగా కంపెనీలు తమ యూజర్లకు 48 గంటల ముందు సమాచారమివ్వాలి. కంపెనీలు తాము ఏ డేటాను, ఎందుకు సేకరిస్తారనే విషయాన్ని యూజర్లకు స్పష్టంగా తెలియజేయాలి. స్పష్టమైన అనుమతిని పొందాలి. యూజర్లు ఎప్పుడైనా తమ అనుమతిని ఉపసంహరించుకునే వీలుంటుం ది. ఈ అంశంపై ఫిర్యాదు చేయాలనుకుంటే నలుగురు సభ్యులతో న్యూఢిల్లీ కేంద్రంగా ఆన్‌లైన్ ద్వారా పనిచేసే డేటా ప్రొటెక్షన్ బోర్డ్ (డీపీబీ)కి ఫిర్యాదు చేయవచ్చు. చట్ట ప్రకారం అవసరమైతే తప్ప, కంపెనీలు ఇకపై అవసరం లేనప్పుడు వ్యక్తిగత డేటాను తొలగించాలి. ఒకవేళ డేటా ఉల్లంఘన జరిగితే, కంపెనీలు యూజర్లకు, డీపీబీకి 72 గంటల్లోపు తెలియజేయాలి. డేటా లీక్ గురించి, దాని ప్రభావంపై వివరణ ఇవ్వాలి. యూజర్లు సురక్షితంగా ఉండటానికి తీసుకోవలసిన చర్యలను వివరించాలి.

## జడేజా జోరుతో సఫారీలు డీలా..

# తొలి టెస్టులో గెలుపు వాకిట భారత్!



ఈడెన్ గార్డెన్స్‌లో జతొలి టెస్టులో భారత్ పట్టుబిగించింది. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(4-29) స్పిన్ మ్యాజిక్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లు తోకముడవగా మ్యాచ్ టీమిండియా గుప్పిట్లోకి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో స్వల్ప ఆధిక్యమే వచ్చినా.. స్పిన్ ద్వయం కుల్దీప్, జడ్డూలు తిప్పేయడంతో రెండో ఇన్నిగ్స్‌లోనూ పర్యాటక జట్టు ఆలౌట్ ప్రమాదంలో పడింది. ప్రధాన ఆటగాళ్లు చేతులెత్తేయగా కెప్టెన్ తెంబ బవుమా(29 నాటౌట్) పోరాడుతున్నాడు. రెండోరోజు మ్యాచ్‌ను శాసించిన భారత్ మూడో రోజే జయభేరి మోగించడం ఖాయం. సొంతగడ్డపై మరో టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు గెలుపు వాకిట నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో.. బౌలర్ల జోరుతో టీమిండియా పట్టుబిగించింది. ఓవర్ నైట్ స్కోర్ 37/1తో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌ను.. లెగ్ స్పిన్నర్ హర్మాన్(4-30) దెబ్బకొట్టాడు. అతడి విజృంభణతో ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరగా.. దక్షిణాఫ్రికాకు 30 పరుగుల ఆధిక్యం లభించింది. దాంతో.. రెండో ఇన్నింగ్స్‌లో గొప్పగా ఆడి మ్యాచ్‌లో నిలవాలనుకున్న సఫారీలకు రవీంద్ర జడేజా(4-29) దిమ్మదిరిగే షాకిచ్చాడు. అతడికి చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్(2-12) కూడా తోడవ్వగా పర్యాటక జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి. మార్కో యాన్సెన్ జతగా తెంబా బవుమా(29 నాటౌట్) కాసేపు ప్రతిఘటించారు. కానీ, కుల్దీప్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించిన యాన్సెన్ స్లిప్‌లో రాహుల్ చేతికి చిక్కాడు. దాంతో.. ఏడో వికెట్ కోల్పోయిన సఫారీ టీమ్ ఆలౌట్ అంచున నిలిచింది. అయితే.. వెలుతురు లేమి కారణంగా మరో పది ఓవర్లకు ముందు ఆటను నిలిపివేశారు.

**తొలి వికెట్‌కు 57 రన్స్**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు రియాన్ రికెల్టన్(23) ఎడెన్ మర్క్‌రమ్(31)లు ధనాధన్ ఆడుతూ భారత్‌పై ఒత్తిడి పెంచాలనుకున్నారు. తొలి వికెట్‌కు 57 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని జస్ప్రీత్ బుమ్రా విడదీసి వికెట్ల వేటకు తెరతీశాడు. మొదట రికెల్టన్‌ను బౌల్డ్ చేసిన యార్కర్ కింగ్ ఆ తర్వాత.. మర్క్‌రమ్‌ను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ తెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ బోల్తా కొట్టించాడు. 82కే మూడు వికెట్ల పడిన వేళ.. కుర్రాళ్లు టోనీ బ్రిట్జ్(24), ట్రిస్టన్ స్టబ్స్(15 నాటౌట్) సఫారీ టీమ్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ కీలక రన్స్ జోడించి స్కోర్ వంద దాటించారు. అయితే.. ఈ జోడీని విడదీసిన బుమ్రా.. ఆ తర్వాత మరో రెండు వికెట్లు తీసి దక్షిణాఫ్రికా పతనాన్ని శాంసించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా టెయిలెండర్ల సాయంతో స్టబ్స్ జట్టు స్కోర్ రెండొందలు దాటించాలనుకున్నాడు. కానీ.. హర్మర్, కేశవ్ మహరాజ్(0)లను ఔట్ చేసిన బుమ్రా 159కేసఫారీల ఇన్నింగ్స్ ముగించాడు.

## రస్సెల్, పథిరన, డికాక్ వేలంలోకి.. పది ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా ఇదే..!



ఐపీఎల్ పందొమ్మిదో సీజన్ రీటెన్షన్‌లో స్టార్ ఆటగాళ్లకు షాక్ తగిలింది. జట్టుకు భారంగా మారిన పలువురు మ్యాచ్ విన్నర్లను ఫ్రాంచైజీలు మొహమాటం లేకుండా వదిలేశాయి. బిగ్ హిట్టర్లు, పేసర్లను రిలీజ్ చేసిన పది జట్లు వేలంలో కొత్తవాళ్లను కొనేందుకు సిద్ధమవుతున్నా యి. కొన్నాళ్లుగా నమ్మకంగా ఆడుతున్న ఆండ్రూ రస్సెల్, వెంకటేశ్ అయ్యర్‌ను కోల్‌కతా వద్దనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 11 మందిని పక్కన పెట్టేసింది. వీరిలో యువ పేసర్ క్వింటన్ మథీశ పథిరన ఒకడు. ఊహాగానాలకు తెరదించుతూ విల్ జాక్స్‌ను ముంబై ఇండియన్స్ అట్టిపెట్టుకుంది. ప్రస్తుతం ఏ ఫ్రాంచైజీ ఎవరిని పంపించేసింది? ఎవరి వద్ద ఎన్ని కోట్ల పర్స్ ఉంది? అనే విషయాలు మీకోసం.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రేడింగ్ డీల్స్, ఆటగాళ్ల రీటెన్షన్ మునుపెన్నడూ లేనంత ఆసక్తి రేపుతోంది. కొన్ని సీజన్లుగా జట్టులో భాగమైన కీలక ఆటగాళ్లను రిలీజ్ చేశాయి ఫ్రాంచైజీలులు. సన్‌రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్‌ను అట్టిపెట్టుకుంది. కానీ, స్పిన్నర్లు ఆడం జంపా, రాహుల్ చాహర్‌లను ఆరెంజ్ ఆర్మీ రిలీజ్ చేసింది. వేలానికి ముందే ట్రేడింగ్‌లో శార్దూల్ ఠాకూర్ ను లక్నో సుంచి రూ.2 కోట్లకు కొన్న ముంబై.. గుజరాత్ నుంచి రూ.2.6కోట్లకు షెర్ఫానే రూథర్‌ఫోర్డ్‌ను దక్కించుకుంది. విల్ జాక్స్‌ను రీటైన్ చేసుకున్న ముంబై నలుగురు విదేశీ క్రికెటర్లను సాగనంపింది. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ వద్ద రూ.2.75 కోట్లు ఉన్నాయంతే. ఐపీఎల్‌లో దిగ్గజ టీమ్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ అత్యధికంగా 11 మందిని వేలానికి పంపించనుంది. వీరిలో.. న్యూజిలాండ్ ద్వయం రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వేలతో పాటు విజయ్ శంకర్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠిలను వదిలేసింది. ట్రేడ్ డీల్ ద్వారా రాజస్థాన్ నుంచి సంజూ శాంసన్‌ను కొన్న సీఎస్కే.. బదులుగా రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చేసింది. డిసెంబర్ 16న జరుగబోయే వేలానికి రూ.43.4 కోట్లతో వెళ్లనుంది చెన్నై. ఎప్పుడు ఎలా ఆడుతాడో తెలియని గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ వదిలేసింది. అతడితో పాటు జోష్ ఇంగ్లిస్, . ఇప్పుడీ ఫ్రాంచైజీ పర్స్‌లో రూ.11.5 కోట్లు ఉన్నాయి.

కోల్‌కతా నైట్ రైడర్స్ : అట్టిపెట్టుకున్న ప్లేయర్లు %-% అజింక్యా రహానే, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, మనీశ్ పాండే, రమన్‌దీప్ సింగ్, రింకూ సింగ్, రొవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.

వదిలేసిన ఆటగాళ్లు – వెంకటేశ్ అయ్యర్, అండ్రూ రస్సెల్, క్వింటన్ డికాక్, అన్రిజ్ నోర్జే, రహ్మానుల్లా గుర్బాజ్, స్పెన్సర్ జాన్సన్.

# స్పోర్ట్స్

## ఒక్క ఛాన్స్ ప్లీజ్: గిల్‌ను బతిమిలాడిన సిరాజ్.. కట్ చేస్తే..



టీమిండియా స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా ఇరుజట్ల మధ్య శుక్రవారం తొలి టెస్టు మొదలైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానం ఇందుకు వేదిక. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. భారత్.. సఫారీలను తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకే ఆలౌట్ చేసి సత్తా చాటింది. టీమిండియా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగగా.. మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు.. అక్షర్ పటేల్ ఒక వికెట్ దక్కించుకున్నారు. అయితే, బుమ్రా ఆది నుంచే అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకోగా.. హైదరాబాదీ పేసర్ సిరాజ్ మాత్రం ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నాడు. తొమ్మిది ఓవర్ల బౌలింగ్‌లో అప్పటికే 43 పరుగులు ఇచ్చేసిన సిరాజ్ మియా చేతికి ఆ తర్వాత బంతి రావడానికి చాలా సమయమే పట్టింది.

ఒకే ఓవర్లో రెండు

ఎట్టకేలకు తను వేసిన పదో ఓవర్లో సిరాజ్ అద్భుతం చేశాడు. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 45వ ఓవర్లో బంతితో రంగంలోకి దిగిన ఈ రైటార్మ్ పేసర్.. తొలి బంతికి కైల్ వెరెన్నె(16)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అదే ఓవర్లో నాలుగో బంతికి మార్కో యాన్సెన్(0)ను బౌల్డ్ చేసి తన ఖాతాలో రెండో వికెట్ జమచేసుకున్నాడు.

ప్లీజ్.. ఒక్క ఓవర్ వేసే అవకాశం ఇవ్వు

ఈ నేపథ్యంలో శుక్రవారం నాటి తొలి రోజు ఆట తర్వాత సిరాజ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ప్లీజ్.. ఒక్క ఓవర్ వేసే అవకాశం ఇవ్వు అని గిల్‌ను అడిగాను. అదే ఓవర్లో ఏకంగా రెండు వికెట్లు తీశాను" అని సిరాజ్ తెలిపాడు.

ఉమెన్ పవర్ ఉత్పత్తులు


అదే విధంగా బుమ్రా గురించి ప్రస్తావిస్తూ.. "వికెట్ తీయడానికి నేను ఇబ్బంది పడుతున్న సమయంలో జస్సీ భాయ్ వచ్చి.. స్టంప్స్ మీదకు బౌల్ చేయమని చెప్పాడు. ఎల్బీడబ్ల్యూ కోసం ట్రై చేయమన్నాడు. బౌల్డ్ చేయడం.. క్యాచ్‌లు పట్టడం.. ఇలా వికెట్ తీయడానికి చాలా ఆప్షన్లు ఉన్నాయని.. నన్ను కేవలం బౌలింగ్ మీద మాత్రమే దృష్టి పెట్టమని చెప్పాడు" అని సిరాజ్ పేర్కొన్నాడు. తాను నిరాశకు గురైన వేళ బుమ్రా తనలో ఆత్మవిశ్వాసం నింపాడని తెలిపాడు. కాగా.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ మొత్తంగా 12 ఓవర్లు బౌల్ చేసి 47 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు కూల్చాడు.

స్వల్ప ఆధిక్యం

కాగా తొలిరోజు సౌతాఫ్రికాను 159 పరుగులకు ఆలౌట్ చేసిన టీమిండియా.. శుక్రవారం ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఈ క్రమంలో శనివారం నాటి రెండో ఆటలో భాగంగా 189 పరుగులకు ఆలౌట్ అయి.. ముప్పై పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించింది. భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ 39 పరుగులతో టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు.




## దర్శకత్వంపై దృష్టి సారించిన రానా..




రామానాయుడు పెద్ద మనవడు రానా మొత్తానికీ తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. రామానాయుడు తన పెద్ద కొడుకు సురేశ్ బాబు ఇద్దరు పిల్లల్లో పెద్దవాడైన రానా ను దర్శకుడిని, చిన్న వాడైన అభిరామ్ ను హీరోను చేయాలని అనుకున్నారు. ఎందుకంటే తన కొడుకులిద్దరిలో సురేశ్ నిర్మాత కాగా వెంకటేశ్ హీరో. ఇద్దరూ ఎప్పుడూ మెగా ఫోన్ పట్టాలని అనుకోలేదు. అయితే రామానాయుడుకు మాత్రం చివరి వరకూ ఒక్క సినిమా అయినా డైరెక్ట్ చేయాలనే కోరిక ఉండేది. కానీ దానిని తీర్చుకోకుండానే ఆయన కన్నుమూశారు. రానా ను డైరెక్టర్ గా చూడాలని రామానాయుడు అనుకోవడానికి కారణం లేకపోలేదు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు.తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి మాట్లాడుతూ..... వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు.

## అనుకున్నట్లే 'వారణాసి' టైటిల్ ఫిక్స్

ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్–రాజమౌళి 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ హడావుడి గురించే డిస్కషన్. హైదరాబాద్ శివారులో ఈ కార్యక్రమం భారీగానే ప్లాన్ చేశారు. అభిమానులతో పాటు వేలాదిమంది దీన్ని వీక్షిస్తున్నారు. అయితే ఈవెంట్ ప్రారంభంలోనే మూవీ టైటిల్ ఏంటనేది ప్రకటించేశారు. గత కొన్నిరోజుల నుంచి అనుకుంటున్నట్లే 'వారణాసి' అని ఫిక్స్ చేశారు. టైటిల్ గ్లింప్స్ వీడియోని ఈవెంట్ స్క్రీన్ పై ప్రసారం చేశారు. టైటిల్ గ్లింప్స్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిపోతోంది. గత కొన్నిరోజుల నుంచి రుద్ర, వారణాసి.. ఇలా పలు టైటిల్స్ వినిపించాయి. వీటిలో ఏది పెడతారా అనే డిస్కషన్ అయితే నడిచింది. ఫైనల్‌గా రాజమౌళి 'వారణాసి' అనే పేరుకే కట్టుబడి ఉన్నట్లు ఇప్పుడీ వీడియోతో క్లారిటీ వచ్చేసింది. ఇందులో మహేశ్ బాబు రుద్ర అనే పాత్రలో కనిపించబోతున్నాడు. ప్రియాంక చోప్రా, మందాకిని పాత్రలో.. పృథ్వీరాజ్ సుకుమారన్, కుంభ అనే విలన్‌గా కనిపిస్తాడు. వీళ్లు ముగ్గురు కాకుండా ఇంకెవరెవరు ఉన్నారనేది వీడియోలో రివీల్ చేస్తారేమో చూడాలి?


## వంద కోట్ల డెబ్యూ.. ఎక్కడికి వెళ్లిపోయాడు?




తొలి సినిమాతోనే వంద కోట్ల వసూళ్లు రాబట్టడం అన్నది ఎంత పెద్ద బ్యాగ్రౌండ్ ఉన్న హీరోకైనా చాలా పెద్ద టార్గెట్టే. 'ఉప్పెన' సినిమాతో ఈ సెన్సేషనల్ ఫీట్ సాధించాడు వైష్ణవ్ తేజ్. ఆ సినిమా సక్సెస్ క్రెడిట్లో హీరోకు మేజర్ షేర్ ఇవ్వలేం కానీ.. డెబ్యూలోనే తన పేరు మీద వంద కోట్ల సినిమా ఉండడం మాత్రం తనకు పెద్ద ప్లస్ అనడంలో సందేహం లేదు. కానీ 'ఉప్పెన'తో వచ్చిన హైప్‌ను అతను సరిగా ఉపయోగించుకోలేకపోయాడు. వైష్ణవ్ రెండో చిత్రం 'కొండపొలం' దారుణమైన ఫలితాన్నందుకుంది. మూడో చిత్రం 'రంగ రంగ వైభవంగా', నాలుగో మూవీ 'ఆదికేశవ' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. తొలి సినిమాతో వచ్చిన పేరు, మార్కెట్ మొత్తాన్ని తర్వాతి మూడు సినిమాలు తుడిచిపెట్టేసి వైష్ణవ్‌ను నేల మీదికి తెచ్చేశాయి. దీంతో తర్వాత ఎలాంటి సినిమా చేయాలనే విషయంలో అయోమయంలో పడిపోయాడీ మెగా కుర్రాడు. 'ఆది కేశవ' రిలీజై రెండేళ్లు కావస్తోంది. ఇప్పటిదాకా తన తర్వాతి సినిమాను వైష్ణవ్ ప్రకటించలేదు. అసలు ఈ రెండేళ్లలో తన కొత్త సినిమా గురించి ఏ కబురూ వినిపించకపోవడం ఆశ్చర్యకరం. మరీ ఇంత గ్యాప్ తీసుకుంటే ప్రేక్షకులు హీరోను మరిచిపోయే అవకాశముంది. కొత్త సినిమాకు బజ్ క్రియేట్ చేయడం కూడా కష్టమే. ఈ రెండేళ్లలో ఒక్క కథను కూడా ఓకే చేసి ముందుకు తీసుకెళ్లకపోయాడంటే వైష్ణవ్ అంత జాగ్రత్త పడుతున్నాడా.. లేక తన దగ్గరికి కథలు రావడం లేదా అన్నది ప్రశ్నార్థకం. ఐతే లేటెస్ట్‌గా వినిపిస్తున్న కబురేంటంటే.. అతను విక్రమ్ కుమార్ నుంచి నరేషన్ విన్నాడట. ఈ ప్రాజెక్టును సీరియస్‌గా పరిగణిస్తున్నాడట. విక్రమ్‌కు కూడా కెరీర్లో బాగా గ్యాప్ వచ్చింది. హలో, గ్యాంగ్ లీడర్, థాంక్యూ ఫ్లాపులతో అతను వెనుకబడిపోయాడు.

## 36 ఏళ్ల తర్వాత రిలీజ్ చేస్తే.. ఇప్పుడూ అదే హంగామా

నాగార్జున కెరీర్‌లో మైల్‌స్టోన్ లాంటి సినిమా 'శివ'. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీ.. రాంగోపాల్ వర్మ అనే దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఓ రకంగా చెప్పాలంటే టాలీవుడ్ రూపురేఖల్ని ఈ చిత్రం మార్చేసిందని చెప్పొచ్చు. సౌండింగ్, సినిమాటోగ్రఫీని సరికొత్త పుంతలు తొక్కించిన ఈ చిత్రం.. తాజాగా రీ రిలీజ్ అయింది. ఇప్పుడు కూడా అద్భుతమైన వసూళ్లు అందుకుంది. అప్పట్లో రూ.కోటి రూపాయల బడ్జెట్ పెడితే రూ.4 కోట్ల వరకు వసూళ్లు వచ్చాయట. దీంతో ఈసారి రీ రిలీజ్ చేద్దామని ఫిక్సవడంతో దాదాపు రూ.2 కోట్లు పెట్టి ఇప్పటి టెక్నాలజీకి తగ్గట్లు డాల్బీ సౌండ్, 4కె విజువల్స్ తీసుకొచ్చారట. గత కొన్ని నెలలుగా ఈ పనంతా రాంగోపాల్ వర్మ దగ్గరుండి చూసుకున్నారట. గత కొన్నిరోజులుగా కొత్త సినిమాలానే దీనికి కూడా ప్రచారం చేశారు. నాగ్, వర్మ కలిసి మీడియాతోనూ మాట్లాడారు. అలా థియేటర్లలోకి వచ్చింది. తొలిరోజు (నవంబరు 14) తెలుగు రాష్ట్రాల్లో మంచి రెస్పాన్స్ అందుకుంది. ఈ క్రమంలోనే రూ.2.5 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ వారం 'కాంత' తప్పితే పెద్దగా చెప్పుకోదగ్గ మూవీస్ ఏం రాలేదు. బహుశా ఇదే 'శివ' రీ రిలీజ్ కలెక్షన్లకు కలిసొచ్చినట్లు ఉంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో చూడాలి?




## స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చిన శర్వానంద్



యంగ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం ఒక మంచి విజయం కోసమా ఎదురుచూస్తున్నాడు. శర్వా ప్రస్తుతం రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. డిసెంబర్ లో బైకర్ తో మెప్పించడానికి సిద్దమైన శర్వా..సంక్రాంతికి నారీ నారీ నడుమ మురారీ సినిమాతో రానున్నాడు. ఇక బైకర్ సినిమా రిలీజ్ కు దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన శర్వా.. కాలేజ్ లను విజిట్ చేస్తూ స్టూడెంట్స్ తో మమేకమై సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా గచ్చిబౌలిలోని రిజోనెన్స్ కాలేజ్ ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా విచ్చేశాడు. శర్వా రాకతో స్టూడెంట్స్ మరింత సందడి చేశారు. ఇక ఈ ఫెస్ట్ లో బైకర్ గురించిన విశేషాలను శర్వా స్టూడెంట్స్ తో పంచుకున్నాడు. అంతేకాకుండా స్టూడెంట్స్ మోటివేషనల్ స్పీచ్ కూడా ఇచ్చాడు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా లేచి నిలబడాలని, తమ జీవితంలో నువ్వు ఏం చేయాలో.. ఏం చేయకూడదో ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని.. నిన్ను నువ్వు నమ్మితే సక్సెస్ అదే వస్తుందని తెలిపాడు.' నేను కొన్ని విషయాలు మీతో పంచుకోవాలనుకుంటున్నాను.

## కపూర్ ఫ్యామిలీపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ.. ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ స్టార్ కుటుంబం కపూర్ ఫ్యామిలీకి సంబంధించి నెట్‌ఫ్లిక్స్ వేదికగా డాక్యుమెంటరీ సిరీస్ రాబోతుంది. బాలీవుడ్ దిగ్గజ నటుడు రాజ్ కపూర్ 100వ బర్త్‌డే సందర్భంగా 'డైనింగ్ విత్ ది కపూర్స్' అనే పేరుతో రూపొందిన ఈ ఫ్యామిలీ డాక్యుమెంటరీ నవంబర్ 21 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఈ డాక్యుమెంటరీలో కపూర్ కుటుంబానికి చెందిన అగ్ర నటులు రణ్‌బీర్ కపూర్, కరిష్మా కపూర్, కరీనా కపూర్ ఖాన్ తదితర ప్రముఖులు తమ కుటుంబ అనుబంధాలు, జ్ఞాపకాలు, బాల్యం గురించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకోనున్నారు. బాలీవుడ్ లెజెండ్, పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్‌ల వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఈ కుటుంబంలోని ప్రస్తుత తరం స్టార్స్ జీవిత విశేషాలు అభిమానులకు ఆసక్తికరంగా మారనున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.